ఆంధ్రజ్యోతి
గుంటూరు
జిల్లా వార్తలు
శనివారం 16 ఆగస్టు 2025



పేరేడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి నారా లోకేశ్

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శకటానికి తృతీయ బహుమతి అందజేస్తున్న లోకేశ్







విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

# స్వాతంత్ర్యోద్యమంలో.. గుంటూరు ఘనత

- మహనీయుల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం
- దేశం గర్వించేలా అమరావతిలో క్వాంటం వ్యాలీ
- స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలతో మంగళగిరిలో మ్యూజియం
- 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి లోకేశ్ సందేశం

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర పోరాటంలో గుంటూరుది ఎంతో ఘన కీర్తి అని, ఈ నేలది చెరగని ముద్ర అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరులోని పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతీయ జెండాని ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్లు, రెడ్‌క్రాస్ వలంటీర్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఓపెన్ టాప్ వాహనంలో పరేడ్‌ని సందర్శించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ

(మిగతా 6వ పేజీలో)





కూరగాయల ప్రదర్శన తిలకిస్తున్న మంత్రి నారా లోకేశ్



విద్యార్థినులకు షీల్డు అందిస్తున్న మంత్రి లోకేశ్



విద్యాశాఖ శకటం



పౌరసరఫరాల శాఖ శకటం





# స్త్రీశక్తి.. సంబరం

- ఉచిత ప్రయాణంపై అతివల ఆనందం
- అట్టహాసంగా ప్రారంభం.. మహిళల కోలాహలం
- బస్సుల్లో జీరో టిక్కెట్ జారీ చేసిన ప్రజాప్రతినిధులు



తెనాలి: బస్సు ముందు మహిళలతో మంత్రి మనోహర్



జెండా ఊపి స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో మరో పథకం స్త్రీశక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం జిల్లా అంతటా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ప్రయాణం హామీ అమలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రభుత్వం స్త్రీశక్తికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో స్త్రీ శక్తిని ప్రారంభించిన వెంటనే జిల్లాలోని డిపోల్లో ప్రజాప్రతినిధులు పథకాన్ని ప్రాంభించారు. ఉచిత ప్రయాణం అమల్లోకి రావడంతో అతివల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. బస్సుల్లో జీరో టిక్కెట్ జారీతో మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

తెనాలి డిపో వద్ద రంగురంగుల ముగ్గులతో మహిళలు స్వాగతం పలకగా మంత్రి నాదెండ్ల మనోహర్ బస్సులకు పూజలు చేసి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. రాజధాని గ్రామం తుళ్లూరులోని ఆర్టీసీ బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు నగర పరిధిలోని స్వర్ణభారతీ నగర్ వద్ద ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పొన్నూరులో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు ఎండీ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల తదితరులు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని వేడుకగా ప్రారంభించారు.

## ఉండవల్లిలో శ్రీకారం

- ఉచిత బస్సును ప్రారంభించిన చంద్రబాబు
- పవన్, లోకేశ్, మహిళలతో కలిసి విజయవాడకు సీఎం

తాడేపల్లి, మంగళగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు ఉండవల్లి నుంచి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఉండవల్లి గుహాలయాల మినీ బస్టాప్ వద్ద నుంచి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, మహిళా ప్రయాణికులతో కలిసి ముఖ్యమంత్రి మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులో విజయవాడ బస్టాండ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళల రోజువారీ ప్రయాణ అవసరాలు, కుటుంబ జీవనోపాధికి సంబంధించిన అంశాలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. పవన్‌కల్యాణ్ బస్సులో మహిళలతో సరదాగా కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. ప్రయాణ మార్గంలో ఉండవల్లి, భరతమాత సెంటర్, మణిపాల్ ఆస్పత్రి తదితర ప్రాంతాలలో ప్రజలు, కూటమి కార్యకర్తలు పెద్దసంఖ్యలో చేరి తమతమ పార్టీ పతాకాలతో ఉచిత బస్సులకు స్వాగతం పలికారు. మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలికగా పలుచోట్ల ప్రజలు బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.కార్యక్రమంలో ఏపీ బీజేపి చీఫ్ మాధవ్, కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



ఉండవల్లి వద్ద బస్సులు కోసం వేచియున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్



గుంటూరు బస్టాండ్‌లో బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు నసీర్, మాధవి మేయర్ రవీంద్ర



ఉచిత బస్సు టికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు



తాడికొండలో బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్



స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

## కొత్త రేషన్ కార్డులు.. 7,500

- 57,004 దరఖాస్తులకు 42,312 ఆమోదం
- ఈ నెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల కోసం మూడేళ్లుగా ఎదురుచూస్తున్న సామాన్యుల కలలు మరో పది రోజుల్లో నెరవేరనున్నాయి. దరఖాస్తుల ప్రక్రియ తుది దశకు చేరడంతో రేషన్ కార్డుల జారీకి మార్గం సుగమమైంది. జిల్లాలో కొత్తగా రేషన్ కార్డుల కోసం 8,552 దరఖాస్తులు రాగా వాటిలో 5,086 దరఖాస్తులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా 3,003 దరఖాస్తులను సిక్స్‌స్టెప్ వ్యాలిడేషన్‌లో భాగంగా తిరస్కరించింది. మరో 463 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. వాటితోపాటు ఇప్పటి వరకూ 4,012 రేషన్‌కార్డు విభజన దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 2వేలకు పైగా దరఖాస్తులకు ప్రభుత్వం ఓకే చెప్పింది. ఈ రెండింటినీ కలుపుకుంటే జిల్లాలో కొత్తగా 7,500 కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది మే 7 నుంచి రేషన్‌కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలుపెట్టగా జిల్లాలో 57,004 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 80 శాతానికిపైగా దరఖాస్తులు సవ్యమైనవి కావడంతో అధికారులు ఆమోదించారు. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు 42,312 దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ కారణంగా 11,504 దరఖాస్తులను తిరస్కరించారు. 3,188 పెండింగులో ఉన్నాయి. ఇప్పటికే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ కార్డుల పంపిణీపై స్పష్టత ఇచ్చారు. ఈ నెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పడంతో ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. కొత్తగా ఇచ్చే రేషన్‌కార్డులు ఏటీఎం పరిమాణంలో ఉంటాయని, కార్డుపై ప్రభుత్వ చిహ్నం, లబ్ధిదారు ఫొటో, కార్డు నెంబరు, షాపు నెంబరు వంటి వివరాలు స్పష్టంగా ముద్రిస్తారని తెలుస్తోంది.

## జీజీహెచ్‌లో.. ఆహార నాణ్యత

**పరీక్షా కేంద్రం ఏర్పాటుకు రూ.20 కోట్లు మంజూరు**

గుంటూరు మెడికల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వైద్య సేవలకు రాష్ట్రస్థాయిలో రిఫరల్ కేంద్రంగా రూపుదాలుస్తున్న గుంటూరు ప్రభుత్వ సమగ్రా స్పత్రిలో రాష్ట్రస్థాయి ఆహార నాణ్యత పరీక్షా కేంద్రం ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ ఆమోదం తెలిపింది. రూ.20 కోట్లతో ఈ ఆధునిక పరీక్ష కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు ఆహార పదార్థాల నాణ్యతా పరీక్షల నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు నమూనాలు పంపిస్తున్నారు. ఇకపై రాష్ట్రంలోనే ఆహార నాణ్యత పరీక్షలు నిర్వహించే అవకాశం కలుగుతుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ)తో కుదిరి న ఒప్పందం మేరకు కేంద్రం ఏర్పాటు జరగనున్నది. ఇటీవల పలు చోట్ల కల్తీ ఆహారం సంఘటనలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో గుంటూరు జీజీ హెచ్‌లో రాష్ట్ర స్థాయిలో ఫుడ్ టెస్టింగ్ సెంటర్ ఏర్పా టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కేంద్రం అన్ని రకాల ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారు. 24 గంటల పాటు పనిచేసేలా సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు.

భోజనకుతూహలం

# గడ్డల్ని కరిగించే కంద ఆకులు

సంస్కృతంలో కందకు 'సూరణం', 'వేరు వెల్లకి' అనే పేర్లు ఉన్నాయి. శూరుడిలా పోరాడేది కాబట్టి ఈ దుంపను సూరణం అంటారు. ఆయుర్వేద గ్రంథాల ప్రకారం- కడుపులో పెరిగే గడ్డలు, ఏలిక పాములపై ఇది పోరాడుతుంది. భౌగోళికంగా చూస్తే - కంద మొక్క దక్షిణాదివారి స్వంతం. ఉష్ణ ప్రాంతాల్లో ఎక్కువగా పెరిగే మొక్క ఇది! భారతదేశం మొత్తం మీద తెలుగు నేలపైన పెరిగే కందకు ప్రసిద్ధి ఎక్కువ. పూర్వం వానప్రస్థాశ్రమంలో కంద మూలాలు తింటూ జీవించేవారని చెప్పేవారు. కంద మూలాలంటే సాధారణ అర్థంలో దుంపకూరలని! కంద అనేది సంస్కృత పదం, దుంప అనేది తెలుగు. ఈ రకంగా చూస్తే కంద లాంటి దుంప కూరలు, ఇతర ఉడక బెట్టిన దుంపలు తింటారని అర్థం. ఇక కంద ఆకులు వెడల్పుగా పెద్దవిగా రెమ్మలురెమ్మలుగా ఉంటాయి. వీటిలో ఎ- విటమిన్, ప్రొటీన్లు, ఫైబర్ ఉంటాయి. ఇక కంద వల్ల కలిగే లాభాలేమిటో చూద్దాం..



- కంద ఆకులకు వేడి చేసే స్వభావం ఉంటుంది. అయితే ఈ స్వభావం వల్ల కంద ఆకులు శరీరంలోని ఉన్న దోషాలను పోగొడతాయి. కఫదోషం వల్ల కలిగే వ్యాధులు ఉన్నవారికి ఈ ఆకులను వండిపెట్టవచ్చు.
- ఒకప్పుడు బోదవ్యాధి ఎక్కువగా ఉండేది. ఆ సమస్య ఉన్నవారికి కంద మంచి ఔషధం.
- కంద కాడల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందు వల్ల ఇవి పొట్టను మృదువుగా చేస్తాయి.
- కంద ఆకులను ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువగా తింటారు. అయితే లేత కంద ఆకులను తింటేనే మంచిది. ముదురు ఆకుల్లో ఆగ్జలైట్ క్రిస్టల్స్ ఎక్కువగా ఉంటాయి. ముదురు ఆకులను నేరుగా తింటే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయి. ఒకవేళ ముదురు ఆకులను తినాలనుకొనేవారు ఆకులను శుభ్రపరచి, సన్నగా తరిగి, మజ్జిగలో వేసి బాగా మెత్తపడేదాకా ఉడికిస్తే ఈ క్రిస్టల్స్ తొలగిపోతాయి.

• గంగరాజు అరుణాదేవి

మేకప్

# తళుక్కున మెరవాలంటే...

ముఖ చర్మాన్ని కాన్వాస్‌గా మలిచి, అందంగా తీర్చి దిద్దడమే మేకప్. అందుకోసం కొంత ఓర్పు, నేర్పు అవసరమవుతాయి. నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకోవడం ఒక ఎత్తైతే, వాటిని తగుమాత్రంగా ముఖానికి అద్దుకోవడం మరొక ఎత్తు. మెరుపులీనే తారలా తళుక్కుమనడం కోసం ఇవిగో ఈ మేకప్ కిటుకులు పాటించండి.



**షేపింగ్:** ముఖం కోలగా మలచాలన్నా, గుండ్రంగా తీర్చిదిద్దాలన్నా అందుకు తగిన మేకప్ మెలకువలు అనుసరించాలి. షాడో, బ్రాంజ్, కాంపాక్ట్‌ల షేడ్‌లను ఆచితూచి ఎంచుకుని, అవసరమైన చోటే అద్దుకోవాలి. ముక్కును తీర్చిదిద్దే తీరు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. అలాగే దవడలు, చెవుల దగ్గర డెప్త్‌ను ఏ మేరకు పెంచాలో అంచనా వేయాలి.

**ముడతలు:** నుదురు, పెదవులు, కళ్ల కింది ప్రదేశాల్లో ముడతలు దాచడం కోసం అవసరానికి మించి కన్‌సీలర్ ఉపయోగించకూడదు. సహజసిద్ధమైన లుక్‌ను సొంతం చేసుకోవడం కోసం కళ్ల కింద ఎరుపు రంగు షేడ్‌ను పలుచగా అద్దుకుని, దాని మీద ఫౌండేషన్ అప్లై చేసుకోవాలి. కన్‌సీలర్‌ను పలుచగా అద్దుకుని, ఫౌండేషన్‌లో కలిసిపోయేలా చూసుకోవాలి.

**హైలైట్:** ముఖంలో కనుబొమలు, పెదవులు... ఇలా ప్రతి ఒక్కరి ముఖంలో ఏదో ఒక ఆకట్టుకునే అంశం ఉంటుంది. కాబట్టి ఆ అంశాన్ని సెంటర్ ఆఫ్ అటెన్షన్‌గా చేసి, దానికి తగ్గట్టు ముఖాన్ని మలిచే ప్రయత్నం చేయాలి. ఆకర్షణీయమైన కళ్లు ఉన్నవారు బోల్డ్ లైనర్‌ను ఉపయోగించాలి. పౌట్‌ను గుర్తించడం కోసం ముదురు రంగు లిప్‌స్టిక్ ఎంచుకోవాలి.

**లైట్‌గా మొదలు పెట్టి:** మేకప్ ఉత్పత్తులను వీలైనంత తక్కువగా వాడడం అలవాటు చేసుకోవాలి. కొద్దిగా కన్‌సీలర్‌ను చర్మం మీద అప్లై చేసి బ్రష్‌తో బ్లెండ్ చేసుకోవాలి. ఇంకొద్దిగా అవసరం పడితే, మళ్లీ అప్లై చేసుకోవాలి. అలాగే కన్‌సీలర్‌ను అప్లై చేయడం కోసం డో ఫుట్ అప్లికేటర్‌ను ఉపయోగించాలి.

**ఐ షాడో బ్రష్:** కనురెప్పల మీద ముడతలు ఉంటే, ఫ్లాట్ బ్రష్‌కు బదులుగా ఫ్లఫీగా ఉండే బ్రష్ వాడాలి. సన్నని మొన కలిగిన బ్రష్ వాడడం వల్ల షాడో, కనురెప్పల ముడతల్లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే చివర్లో క్రీజ్ బ్రష్‌తో అదనపు షాడోను తొలగించుకోవాలి.

# పిల్లలు ఆలస్యంగా పడుకుంటున్నారా..?

పిల్లలు నిద్రకు ఉపక్రమించే సమయం, ఎన్ని గంటలు పడుకుంటున్నారనే అంశాలు వారి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారంతోపాటు సరైన నిద్ర కూడా అత్యవసరమని నిపుణులు చెబుతున్నారు. పిల్లలు సమయానికి నిద్రపోవడం వల్ల కలిగే లాభాలు, ఆలస్యంగా పడుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకుందాం...



**సమయానికి నిద్రిస్తే...**

- పిల్లలు రోజూ సరైన సమయానికి నిద్రించడం వల్ల శారీరకంగా వారి ఎదుగుదల బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. నేర్చుకొనే సామర్థ్యం పెరుగుతుంది. హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. తరచుగా ఒత్తిడికి గురికాకుండా భావోద్వేగాల పరంగా నియంత్రణలో ఉంటారు. ఆకలి పెరిగి చక్కగా ఆహారం తినగలుగుతారు. దీనివల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది. ఎటువంటి వ్యాధులు రాకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు.

**ఆలస్యమైతే...**

- నిద్ర సరిపోక కళ్లు, మెదడు అలసిపోతాయి. దీంతో పిల్లలు రోజంతా చిరాకుగా ప్రవర్తిస్తుంటారు. జీర్ణ సమస్యలు, ఆకలి లేకపోవడం, మలబద్ధకం లాంటివి ఎదురవుతాయి. కొంచెం పెద్ద పిల్లలకయితే ఏకాగ్రత కుదరదు. చదివిన అంశాలు గుర్తుండవు. పరీక్షలు సరిగా రాయలేక నిరాశ, ఆందోళనలకు గురవుతూ ఉంటారు. పిల్లలు ఆలస్యంగా పడుకుని, ఆలస్యంగా నిద్రలేస్తుంటే తల్లిదండ్రులు గమనించి ఆ అలవాటును మాన్పించాలి.

**ఏ సమయానికి పడుకోవాలంటే...**

- చిన్న పిల్లలు రాత్రి ఎనిమిదింటికల్లా పడుకోవడం మంచిది. బడికి వెళ్లే పిల్లలు రాత్రి తొమ్మిది లోపు పడుకోవాలి. కనీసం ఎనిమిది నుంచి పది గంటలపాటు నిద్రించడం వారి ఆరోగ్యానికి మంచిది.

వంటిల్లు



కృష్ణునికి అటుకులు, పాలు, మీగడ, వెన్న అంటే ఇష్టమని మనందరికీ తెలుసు. కృష్ణాష్టమి రోజున వీటితో రకరకాల వంటకాలు తయారుచేసి కృష్ణునికి నివేదిస్తూ ఉంటాం. తక్కువ సమయంలో తేలికగా అటుకులతో తయారుచేసే రుచికరమైన నైవేద్యాల గురించి తెలుసుకుందాం...

# అల్లరి కృష్ణునికి అటుకుల నైవేద్యం..!

- పాలు చిలకరించకుండా మరో నాలుగు చెంచాల నెయ్యి వేసి చేస్తే లడ్డూలు చాలా రోజుల వరకు నిల్వ ఉంటాయి.

## అటుకుల లడ్డు

### కావాల్సిన పదార్థాలు

అటుకులు- రెండు కప్పులు, నెయ్యి- అయిదు చెంచాలు, జీడిపప్పు పలుకులు- కొన్ని, బాదం పలుకులు- కొన్ని, ఎండు కొబ్బరిపొడి- రెండు చెంచాలు, యాలకులు- మూడు, తురిమిన బెల్లం- ముప్పావు కప్పు, కాచి చల్లార్చిన పాలు- మూడు చెంచాలు

### తయారీ విధానం

- స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో అటుకులు వేసి దోరగా వేయించి పళ్లెంలోకి తీయాలి. వాటిని చల్లార్చాలి. స్టవ్ మీద పాన్ పెట్టి రెండు చెంచాల నెయ్యి వేసి వేడిచేయాలి. అందులో జీడిపప్పు పలుకులు, బాదం పలుకులు వేసి ఎర్రగా వేయించాలి. తరవాత ఎండు కొబ్బరి పొడి వేసి బాగా కలిపి స్టవ్ మీద నుంచి దించాలి.
- మిక్సీలో చల్లారిన అటుకులు, యాలకులు వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. తరవాత బెల్లం తురుము వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని జీడిపప్పు- బాదం పలుకుల మిశ్రమంలో వేసి బాగా కలపాలి. అందులో మూడు చెంచాల నెయ్యి వేసి కొద్దికొద్దిగా పాలు చిలకరిస్తూ ముద్దలా కలపాలి. ఈ మిశ్రమాన్ని చేత్తో కొద్ది కొద్దిగా తీసుకుంటూ లడ్డూలు చుట్టుకోవాలి. అంతే..! కృష్ణునికి ఎంతో ఇష్టమైన అటుకుల లడ్డు రెడీ..!

- అటుకులను చిన్న మంట మీద నెమ్మదిగా వేయించుకోవాలి. లేదంటే తొందరగా మాడిపోతాయి.

## అటుకులు పెసరపప్పు పాయసం


### కావాల్సిన పదార్థాలు

అటుకులు- ఒక కప్పు, పెసర పప్పు- అర కప్పు, బెల్లం- ఒక టీంబావు కప్పులు, నెయ్యి- నాలుగు చెంచాలు, కాచి చల్లార్చిన పాలు- మూడు కప్పులు, యాలకుల పొడి- అర చెంచా, కొబ్బరి ముక్కలు- కొన్ని, జీడిపప్పు పలుకులు- కొన్ని, బాదం పప్పులు- కొన్ని, కిస్‌మిస్‌లు- కొన్ని, నీళ్లు- తగినన్ని

### తయారీ విధానం

- స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో పెసరపప్పు వేసి దోరగా వేయించి మరో గిన్నెలోకి తీయాలి. అందులో నీళ్లు పోసి పెసరపప్పును రెండుసార్లు కడగాలి. తరువాత రెండు కప్పుల నీళ్లు పోసి పావుగంటసేపు నానబెట్టాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో బెల్లం వేసి పావుకప్పు నీళ్లు పోయాలి. బెల్లం పూర్తిగా కరిగిన తరవాత స్టవ్ మీద నుంచి దించి మరో గిన్నెలోకి వడబోయాలి. స్టవ్ మీద పాన్ పెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి వేడిచేయాలి. అందులో కొబ్బరి ముక్కలు, జీడిపప్పు పలుకులు, బాదం పప్పులు, కిస్‌మిస్‌లు వేసి ఎర్రగా వేపి పళ్లెంలోకి తీసుకోవాలి. తరువాత అటుకులు వేసి, దోరగా వేయించి మరో పళ్లెంలోకి తీయాలి. అదే గిన్నెలో నానబెట్టిన పెసరపప్పును నీళ్లతో సహా వేసి ఉడికించాలి. మధ్యలో ఒక చెంచా నెయ్యి వేసి కలపాలి. పెసరపప్పు మెత్తగా ఉడికిన తరువాత వేయించిన అటుకులు వేసి కలపాలి. రెండు నిమిషాల తరువాత పాలు పోసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అయిదు నిమిషాలు ఉడికించి స్టవ్ మీద నుంచి దించాలి. తరవాత బెల్లం నీళ్లు పోసి కలపాలి. మళ్లీ గిన్నెను స్టవ్ మీద పెట్టి రెండు నిమిషాలు మిశ్రమాన్ని ఉడికించాలి. అదే సమయంలో... వేయించి పెట్టుకున్న కొబ్బరిముక్కలు, జీడిపప్పు, బాదం పప్పులు, కిస్‌మిస్‌లతోపాటు యాలకుల పొడి వేసి కలిపి స్టవ్ మీద నుంచి దించాలి. అంతే! కమ్మని అటుకులు-పెసరపప్పు పాయసం నైవేద్యానికి రెడీ!

- పాయసాన్ని జారుగా ఉన్నప్పుడే స్టవ్ మీద నుంచి దించాలి. అది చల్లారిన తరవాత కొద్దిగా గట్టిపడుతుంది.



- బెల్లం నీళ్లు పూర్తిగా చల్లారిన తరవాతనే పాలు-అటుకులు-పెసరపప్పు మిశ్రమంలో కలపాలి. లేదంటే పాలు విరిగిపోవచ్చు.

- అటుకుల్లో ఎ, బి, సి, కె విటమిన్లతోపాటు ప్రొటీన్లు, పిండిపదార్థాలు, ఐరన్, పీచుపదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అటుకులను తరచూ తినడం వల్ల నీరసం తగ్గుతుంది. రక్తహీనత, జీర్ణ సమస్యలు, గుండె జబ్బులు దరిచేరవు. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. అటుకుల్లో క్యాలరీలు, కొవ్వులు ఉండవు కాబట్టి ఎక్కువగా తిన్నప్పటికీ శరీరం బరువు పెరగదు. ఇవి త్వరగా జీర్ణమవుతాయి. అందుకే అటుకులను పిల్లలు, వృద్ధులు, గర్భిణులకు బలవర్ధకమైన ఆహారంగా నిపుణులు సూచిస్తున్నారు.

సంకల్పం

# నాట్యం... పరవశం

**మూడు గంటలు భరతనాట్యం... మధ్యలో పావుగంట విరామం... అలా ఏకధాటిగా 170 గంటల ప్రదర్శన..! సాధ్యమేనా..? అందరిదీ ఇదే సందేహం. కానీ... అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించింది ఇరవయ్యేళ్ల రెమోనా ఎవెట్టే పెరీరా. అమ్మ అండతో... స్నేహితులు, సన్నిహితుల ప్రోత్సాహంతో... ఈ మెగా ఫీట్‌ను దిగ్విజయంగా ముగించి... 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన రెమోనా కథ ఇది.**





"మాటల్లో చెప్పలేని భావాలను నాట్యంతో వ్యక్తీకరించవచ్చు. సంప్రదాయ నృత్యంలోని గొప్పదనం అదే. కాళ్లకు గజ్జె కట్టి, శరీరం లయబద్ధంగా కదులుతున్నప్పుడు నన్ను నేను మరిచిపోతాను. నర్తిస్తున్నంతసేపూ ఏదో తెలియని పరవశానికి లోనవుతాను. నేను అమితంగా ఇష్టపడింది, తొలిసారి ప్రేమలో పడింది భరతనాట్యంతోనే. కర్ణాటక రాష్ట్రం మంగళూరు నగరం మాది. ఊహ తెలియనప్పుడే మా అమ్మ నన్ను తీసుకువెళ్లి భరతనాట్యం గురువుకు అప్పగించింది. ఇక అప్పటి నుంచీ నాకు అదే లోకం అయిపోయింది. దీని వెనుక ఒక చిన్న కథ ఉంది. సంప్రదాయ నృత్యం అభ్యసించాలని మా అమ్మ ఎన్నో కలలు కన్నది. కానీ సామాజిక కట్టుబాట్ల పేరుతో ఇంట్లోవాళ్లు అనుమతించలేదుట. అందుకే నాకు కళలు నేర్పించాలని నిర్ణయించుకుంది. కానీ భరతనాట్యం వైపు వెళ్లమని తను నన్ను బలవంతం పెట్టలేదు. దీంతోపాటు పెయింటింగ్, ఇతర నాట్య రీతులు కూడా ఆరంభంలో సాధన చేశాను. అయితే ఎందుకో తెలియదు... అన్నిటికంటే నన్ను భరతనాట్యమే అమితంగా ఆకర్షించింది.

### ఆలోచన అలా వచ్చింది...

ఆరంభం నుంచీ మా గురువు శ్రీవిద్య మురళీధర్ గారి దగ్గరే నాట్యం అభ్యసిస్తున్నాను. భరతనాట్యం నాకు ఒక సంప్రదాయ నృత్య సాధన మాత్రమే కాదు... భావోద్వేగాల బంధం. ఆధ్యాత్మిక అనుబంధం. నేను వేరు, నాట్యం వేరు కాదు. ప్రస్తుతం నేను బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. విద్య ఎంత ముఖ్యమో కళ కూడా అంతే ముఖ్యం. అందులో ఎప్పుడూ ఏదో కొత్తగా చేయాలని తపిస్తుంటాను. అలా ఒక రోజు ఇన్‌స్టాగ్రామ్ చూస్తుంటే... 'డ్యాన్స్ మారథాన్' అని కనిపించింది. అలాంటిది ఒకటి ఉంటుందని కూడా అప్పటివరకు నాకు తెలియదు. ఆశ్చర్యం కలిగింది. నన్ను బాగా ఆకర్షించింది. 'నేను ఎందుకు ప్రయత్నించకూడదు' అనిపించింది.

### అనుకున్నది 24 గంటలే... కానీ...

ఎప్పుడైతే ఆలోచన వచ్చిందో వెంటనే కార్యరంగంలోకి దిగాను. డ్యాన్స్ మారథాన్‌కు సంబంధించిన అప్లికేషన్ మా కాలేజీవాళ్లు తెప్పించారు. ముందుగా అనుకున్నది 24 గంటల మారథాన్. కానీ అప్లికేషన్ నింపుతుంటే... 170 గంటలు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఆ సంఖ్య నా మదికి ఎలా తట్టిందో తెలియదు. దరఖాస్తులో రాసే ముందు అమ్మకు చెప్పాను. తను అవాక్కయింది. కాసేపటికి తేరుకొని... 'అంటే ఎన్ని రోజులు' అని అడిగింది. 'సుమారుగా ఏడు రోజుల రెండు గంటలు' అన్నాను. ఆశ్చర్యంగా నా వైపు చూస్తూ... 'నిజంగానే చేద్దామనుకొంటున్నావా' అంటే... 'అవును' అని బదులిచ్చాను. మరో ఆలోచన లేకుండా... 'అయితే నా మద్దతు నీకు ఉంటుంది' అంది అమ్మ.

### ప్రత్యేక సన్నాహకాలు లేకుండానే...

ఈవెంట్‌కు కొన్ని వారాల ముందే 170 గంటలు నాన్‌స్టాప్‌గా భరతనాట్య ప్రదర్శన ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. దాంతో సన్నాహకాలకు ఎక్కువ సమయం లేకుండా పోయింది. అయితే నా మనసులో ఒకటే అనుకున్నా... 'వారం రోజుల పాటు నిద్ర ఉండదు. కనుక దానికి ముందు బాగా నిద్ర పోవాలి' అని. ఈ మారథాన్ కోసం నేను సన్నద్ధమైంది ఏదైనా ఉందంటే... అది కంటి నిండా కునుకు తీయడమే. చివరకు ఈవెంట్ రోజు, అంటే జూలై 21 వచ్చేసింది. ప్రదర్శన మొదలుపెట్టాను. మా కాలేజీ ఆడిటోరియంలోనే. నాకు తెలుసు... మొదటిరోజు హాయిగానే సాగిపోతుందని. మూడో రోజు నుంచి కష్టపడాల్సి వస్తుందని అనుకున్నా. కానీ నా అంచనాలు తలకిందులు అయ్యాయి. తొలి రోజే ఆపేద్దామనుకున్నా. అమ్మ 'నువ్వు చేయగలవు' అని ఆత్మవిశ్వాసం నింపింది. ఆడిటోరియంలో నా స్నేహితులు, స్థానికులు, అధ్యాపకులు... అందరూ నాకు అండగా నిలిచారు. నాకు నిద్ర వచ్చినప్పుడల్లా... చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ ఉత్సాహపరిచారు. మూడు గంటల నాట్యం... మధ్యలో పావుగంట విరామం. ఎక్కువగా అరటి, ఆపిల్, జామపండ్లు, కొబ్బరి నీళ్లతోనే సరిపెట్టుకున్నా. నిద్ర మరీ ముంచుకొస్తే ఒకటి రెండు సిప్‌లు కాఫీ. రాత్రి అయ్యేసరికి విపరీతమైన వెన్ను, కాళ్ల నొప్పులు. తట్టుకోలేక కళ్లల్లో నీళ్లు తిరిగేవి. అన్నిటి కంటే పెద్ద సవాలు... నిద్ర ఆపుకోవడం. అన్నిటినీ భరించాను. అందరి సహకారంతో జూలై 28న విజయవంతంగా మారథాన్ ముగించాను.

### అమ్మ లేకపోతే నేను లేను...

నా జీవితంలోనే కాదు... నా ఈ నాట్య ప్రయాణంలోనూ మా అమ్మ పాత్ర ప్రముఖమైనది. వెల కట్టలేనిది. నా ప్రతి దశలో తోడై, అడుగడుగునా ప్రోత్సహిస్తూ వస్తోంది. అంతేకాదు... నాట్య ప్రదర్శనకు అవసరమైన దుస్తులు తనే డిజైన్ చేసి, కుడుతుంది. అమ్మ నా నిశ్శబ్ద భాగస్వామి. నన్ను నలుగురిలో గొప్పగా నిలబెట్టడానికి అహర్నిశలూ కష్టపడుతుంది. తను లేకపోతే నేను లేను. నా మారథాన్ సమయంలో అమ్మ కూడా నిద్ర పోలేదు. సరిగ్గా తినలేదు. నిరంతరం నన్ను అంటిపెట్టుకొనే ఉంది.

### సరికొత్త రికార్డు...

నా ప్రదర్శన 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నమోదైంది. ఇది నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రికార్డు నెలకొల్పాననే ఆనందం కన్నా... అంత పెద్ద లక్ష్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగాననేదే నాకు ఎక్కువ సంతృప్తిని ఇస్తోంది. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం నాకు ఇదే మొదటిసారి కాదు. గతంలో పిల్లలకు ఇచ్చే అత్యున్నత అవార్డు... 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను నరేంద్ర మోదీ చేతుల మీదుగా అందుకున్నాను. నేను ఎక్కడ ఉంటే అక్కడ భరతనాట్యం ఉండేలా కృషి చేస్తాను. ప్రస్తుతం ట్రాన్స్‌జెండర్స్ పిల్లలకు నృత్యం నేర్పిస్తున్నాను. భరతనాట్యంలో పీహెచ్‌డీ చేయాలనేది నా కల. తద్వారా ఈ కళారూపాన్ని మరింత లోతుగా అర్థంచేసుకొనే అవకాశం లభిస్తుంది కదా."

# వ్యక్తిగత గౌరవం పెరిగేలా...

మనం వ్యక్తిగతంగా ఎదగడానికి మన అలవాట్లే దోహదం చేస్తాయి. ఒక్కోసారి తెలిసీ తెలియక చేసే పొరబాట్లు నలుగురిలో నగుబాటుకి గురిచేస్తూ ఉంటాయి. అలాకాకుండా సమాజంలో ఉన్నతంగా నిలవాలంటే ఏవిధంగా మెలగాలో తెలుసుకుందాం...

- కొంతమంది వ్యక్తిగతమైన ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ ఉంటారు. గంట గంటకూ కామెంట్లు, లైక్‌లు చూస్తూ ఉంటారు. అనుకున్నట్లు జరిగితే సంతోషమే. కానీ అలా కానిపక్షంలో భావోద్వేగాల మీద నియంత్రణ కోల్పోతూ ఉంటారు. దీనివల్ల మానసికంగా అశాంతి, అసహనం, కోపం పెరుగుతాయి. ఇవి వ్యక్తిగత గౌరవాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే సామాజిక మాధ్యమాల్లో గడపడాన్ని తగ్గించుకోవాలి.
- కొంతమంది ఎప్పుడూ ఎదుటివారిలో తప్పులు వెతుకుతూ ఉంటారు. చిన్న చిన్న అంశాలనే పెద్దవిగా చేసి అనవసరమైన గందరగోళం సృష్టిస్తూ ఉంటారు. అలాకాకుండా తప్పు అనిపించిన అంశాన్ని నేరుగా మృదువుగా చెప్పడం మంచిది. దీనివల్ల నలుగురిలో సానుకూలంగా వ్యవహరించడం అలవడుతుంది.



- వాయిదా వేసే ధోరణి చాలామందిలో కనిపిస్తూ ఉంటుంది. మీటింగ్ లేదా ఫంక్షన్‌కి వస్తానని చెప్పి ఆఖరు నిమిషంలో రానని చెప్పడం, చేయాల్సిన పనులను ఎప్పటికప్పుడు వాయిదా వేయడం లాంటివి వ్యక్తిగత గౌరవాన్ని తగ్గిస్తాయి. కాలయాపన చేయకుండా క్రమశిక్షణతో మెలగడం అలవాటు చేసుకోవాలి.

# గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ



## నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ నోరీ


పెట్ సీటీ స్కాన్‌ను పరిశీలిస్తున్న దత్తాత్రేయుడు

గుంటూరు మెడికల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధుల వైద్య సలహాదారుగా నియమితులైన ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను శుక్రవారం సందర్శించారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్‌తో కలిసి హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న పెట్ సిటీ స్కాన్‌ని పరిశీలించారు. ఇన్‌స్టాలేషన్ పనులను సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి ఆయనకు వివరించారు. జనరల్ సర్జరీ ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ తదితర క్యాన్సర్ ట్యూమర్ వ్యాధులకు సంబంధించిన అన్ని కేసులకు ప్రభుత్వ సమగ్ర వైద్య శాల నాట్కో సెంటర్‌లోనే సమర్థంగా వైద్యం అందుబాటులో వస్తుందని దత్తా త్రేయుడు తెలిపారు. ఇన్‌పేషెంట్‌గా చేరే కేన్సర్ రోగులకు పెట్ సిటీ స్కాన్‌ని ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రైమ్ హాస్పిటల్‌లో స్వాతంత్ర్య వేడుకలు


స్వాతంత్ర్య వేడుకల్లో దేగల ప్రభాకర్ తదితరులు

గుంటూరు మెడికల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక నాజ్ సెంటర్‌లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ అధినేత, ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### కాటూరిలో 60 అడుగుల జెండా ఆవిష్కరణ...


కాటూరి మెడికల్ కాలేజీలో భారీ జాతీయ జెండా

గుంటూరు రూరల్ ప్రత్తిపాడు మండలంలోని కాటూరి మెడికల్ కాలేజీలో శుక్రవారం దేశ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలేజీ చైర్మన్ కాటూరి సుబ్బారావు 60 అడుగుల మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ స్వైరరావు బోధన, బోధనేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కొత్తపేటలోని శ్రీ జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ పర్వనా జాతీయ జెండాను ఆవిష్కరించారు. 1990-91 సంవత్సరం పూర్వ విద్యార్థులు 2024-25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో 90 శాతం మార్కులు పైగా వచ్చిన 11 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి నగదు, మెమోంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వేణుగోపాలరావు, పూర్వ విద్యార్థులు కొడాలి ప్రసాద్, బి.పార్థసారథి, ఎ.శ్రీకాంత్, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు, సిబ్బందికి సేవా పతకాలు

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ మేరకు శుక్రవారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవా పతకాలు, సేవా పతకం, అభినందన పత్రాలు అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

గుంటూరు (విద్య), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు సందర్భంగా గుంటూరులో అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఎనిమిది రోజులు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్టీసీ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.


విద్యార్థులకు పంపిణీ చేసిన మొక్కలు

## ఎమ్మెల్యే కార్యాలయం ముందు మహిళ ఆత్మహత్యాయత్నం

● జీజీహెచ్‌కు తరలింపు

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : తూర్పు ఎమ్మెల్యే నసీర్ కార్యాలయం ముందు తెలుగు మహిళా నాయకురాలు ఆత్మహత్యాయత్నం చేసింది. తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఇటీవల తెలుగు మహిళా నాయకురాలు గుడిపల్లి వాణితో వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు వీడియో లీక్ అయిన విషయం విధితమే. అయితే గుర్తు తెలియని వ్యక్తులు తన ఫోన్ హ్యాక్ చేసి తన భర్తతో మాట్లాడుతున్న వీడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో విడుదల చేశారంటూ బాధిత మహిళ గుడిపల్లి వాణి ఆరోపించారు. అంతేగాక ఆమె కొత్తపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన కొత్తపేట పోలీసులు సేకరించిన ప్రాథమిక ఆధారాల ప్రకారం తెలుగు మహిళా నాయకురాలు షేక్ సూఫియా, అదేవిధంగా నల్లచెరువుకు చెందిన మల్లి, ఆయన తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ కేసులో తనను బలిపశువును చేయబోతున్నారని ఆమె ఆందోళనకు గురైంది. దీనిలో భాగంగా రెండు రోజుల క్రితం ఆమె ఏకంగా సోషల్ మీడియాలో ఓ వీడియోను కూడా విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం మధ్యాహ్నం బాధితురాలు సోఫియా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వాస్తవానికి ఈ కేసులో పోలీసులు ఇంతవరకు ఏ ఒక్కరిని నిందితులుగా గుర్తించలేదు.

వీడియో లీకేజి కేసులో నిందితులు ఎవరనేది ఇంకా తేలలేదని కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి స్పష్టం చేసారు. కేసు కొలిక్కిరావడానికి ఇంకా కొంత సమయం పడుతుందని తెలిపారు. ఆధారాలు లేకుండా ఎవరినీ కేసులో నిందితులుగా గుర్తించడం జరగదన్నారు.

## నగ్నంగా వీడియో కాల్ చేయాలంటూ బెదిరింపులు

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన యువతికి నగ్నంగా వీడియో కాల్ చేయాలంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్న యువకుడిపై అరండల్‌పేట స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేసారు. నగరంలోని మల్లికార్జున పేటకు చెందిన 19 సంవత్సరాల యువతి ఇంటర్ చదువుతోంది. బత్తుల సుందర్ అనే అతను సంవత్సరం క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. తనతో మాట్లాడకపోతే ఇంట్లో తల్లిదండ్రులకు లేనిపోనివి చెబుతానని బెదిరించాడు. ఆ తరువాత ఇరువురు మాట్లాడుకుని ప్రేమించుకున్నారు. తనకు నగ్నంగా కాల్స్ మాట్లాడమని ఒత్తిడి చేయడంతో బాధిత యువతి అతనితో మాట్లాడటం మానివేసింది. అప్పటి నుండి తిరిగి మాట్లాడమని లేదా ఫొటోలు మార్ఫింగ్ చేసి అందరికీ సోషల్ మీడియాలో పెడతానని బాధితురాలిని బెదిరిస్తున్నాడు. అంతేగాక ఈ నెల 4న ఆమె ఇంటికి వెళ్లి గొడవ పడి బెదిరించినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రోజాలత తెలిపారు.


పశ్చిమ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నసీర్

# స్వాతంత్ర్యంతోనే స్వేచ్ఛా వాయువులు

● ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యంతోనే దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలిగారని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు నిజమైన ప్రజాస్వామ్య స్వేచ్ఛా వాతావరణాన్ని అనుభవిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవిస్తూ, అభివృద్ధి మార్గంలో అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వర్, ఉల్లి గోపాల్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

### యువత గొప్ప పౌరులుగా ఎదగాలి: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): యువత గొప్ప పౌరులుగా ఎదగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. గుంటూరు తూర్పు కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. నగరంలోని మాయాబజార్ సెంటర్, బేరింగ్ అసోసియేషన్, ట్యాక్సీ స్టాండ్ అసోసియేషన్, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటీష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, భారతీయుల స్వేచ్ఛా గీతిక అని అన్నారు.

### అమరవీరుల త్యాగ ఫలం : శ్రావణ్‌కుమార్

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలం అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాటి నాయకులు చేసిన పోరాట స్ఫూర్తి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో దాసరి రాజామాష్టారు, కంచర్ల శివరామయ్య, గుంటుపల్లి శేషగిరిరావు, పూలా విజయలక్ష్మి, వకుళా దేవి, కోకా బాలాజీ, వలివేటి ధర్మారావు, మన్నవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం : హరి

గుంటూరు మెడికల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎంతోమంది ప్రాణత్యాగంతోనే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని జిల్లా జన సేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శుక్రవారం శ్రీనివాసరావుతోటలో జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ముస్లిం పెద్దలు హిమాయత్‌తో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సరోజినీ, ధరణి , నాజర్‌వలి, చెన్నా పోతురాజు , మెహబుబ్ బాషా, రాధాకృష్ణ, సుబ్బారావు, బద్రి, బాలకృష్ణ, చింతకాయల సాయి, చాంద్, మస్తాన్‌వలి, కోలా మల్లి, కే ప్రసాద్, హఫీజ్, రాఘవులుపాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

గుంటూరు(తూర్పు), ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేట, మల్లయ్య లింగం భవన్ వద్ద సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవఅధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తిలు తదితరులు పాల్గొని సమరయోధుల పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో కోట మాల్యాద్రి, అకిటి అరుణ్ కుమార్, కొల్లి రంగారెడ్డి, బందెల నాసర్ జీ, జంగాల చైతన్య, షేక్ వలి, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● స్థానిక లాలుపురం, బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వారి కలలను ప్రధాని మోదీ సాకారం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిడాంబి దేవరాజన్, నేరేళ్ల మాధవరావు, యడ్లపాటి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక పాత గుంటూరు, యాదవ బజారు, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో యాదవ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, స్థానిక నాయకులు తలారి రాము జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక నాయకులు కుర్రా పున్నారావు, కడియాల శ్రీనివాసరావు, చల్లా బాలాజీ, బి.ప్రసాదు, ఆరాధ్యుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


జెండా ఎగరవేస్తున్న భాష్యం రామకృష్ణ డాక్టర్ నిమ్మల శేషయ్య తదితరులు

గుంటూరు (విద్య) ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. భాష్యం విద్యా సంస్థలలో స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని ఈ నాటి యువతరం గుర్తెరిగి వారి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. యువత తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించి దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేయాలన్నారు. అనంతరం మెయిన్ క్యాంపస్‌లో మువ్వన్నెల జెండాను రామకృష్ణ ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శేషయ్య, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏవో ఆచారి పాల్గొన్నారు.

### ఆర్‌వీఆర్ అండ్ జేసీలో....


మాట్లాడుతున్న చిలుకూరి వాసు

గుంటూరు(విద్య),ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిలుకూరి వాసు జెండాను ఎగురవేశారు. చిలుకూరి వాసు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్య సాధన జరిగిందని, అన్ని రంగాల్లో భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే స్వాతంత్రోద్యమ కారుల ఆశయాలకు సరైన నిర్వచనం లభిస్తుందన్నారు. దేశ ప్రగతే లక్ష్యంగా బానిసత్వ విముక్తి, స్వపరిపాలన కోసం ఎందరో మహనీయులు బ్రిటీష్ వారిపై పోరాడి ప్రాణ త్యాగాలు చేశారని వారిని స్మరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ ఆర్ అండ్ డి డాక్టర్ కె.రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### విజ్ఞాన్స్ యూనివర్సిటీలో...


విజ్ఞాన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గుంటూరు (విద్య), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవడం కోసం కాదు, ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవడం కోసం అన్ని సూచనలు మనకు అనుకూలంగా ఉన్నాయని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ, జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి ముందుగా నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, వర్సిటీ అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### సుమేధ పాఠశాలలో..


సుమేధలో జెండాను ఆవిష్కరిస్తున్న జనార్ధనరావు తదితరులు

స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ పాఠశాలలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ముస్నంగీ చంద్రశేఖర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి దేశభక్తి గీతాలు ఆలపించారు. విశ్రాంత ఎన్జీవో నాయకులు సత్యా జనార్దన్ రావు ఆధ్వర్యంలో పదో తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాల హెచ్ఎం రాంబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### లిటిల్ స్టెప్స్ పాఠశాలలో...

లిటిల్ స్టెప్స్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల డైరెక్టర్ జెండా ఆవిష్కరించారు విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు

### శ్రీ మేధలో...


శ్రీ మేధాలో జెండా ఆవిష్కరిస్తున్న అన్నా నందకిషోర్

గుంటూరు (విద్య) ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక కొత్తపేటలోని శ్రీ మేధ కళాశాలలో స్వాతంత్ర వేడుకలు వైభవంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ అన్న నందకిషోర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తిని విద్యార్థులు నిత్యం స్మరించుకోవాలని సూచించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల స్ఫూర్తిని మరవరాదని విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తొలుత చైర్మన్ అన్నా నందకిషోర్ జెండా ఆవిష్కరించారు.

### సెయింట్ లారెన్స్‌లో...

గుంటూరు (విద్య )ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి కే.ఏసుపాదం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మేకల రవీంద్రబాబు, మేకల శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న మేకల రవీంద్రబాబు తదితరులు

### వెంకటేశ్వర బాల కుటీర్‌లో

గుంటూరు (విద్య) ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగుల స్ఫూర్తిని స్మరించుకోవాలని శ్రీ వెంకటేశ్వర కుటీర్ నిర్వాహకురాలు మరుద్వతి ఉన్నారు. చౌడవరంలోని వెంకటేశ్వర బాల కుటీర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎండీ నస్రీన్, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, పద్మజ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## పల్లెవెలుగు బస్సుల్లో మహిళల సందడి

● స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు, మేయర్


గుంటూరు - తెనాలి పల్లెవెలుగు సర్వీసులో జీరో ఫేర్ టిక్కెట్ పొందిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, పక్కన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం స్త్రీ శక్తి పథకానికి శుక్రవారం శ్రీకారం చుట్టగా గుంటూరు బస్టాండ్ ప్రాంగణం మహిళల సందడితో కోలాహలంగా మారింది. గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ జీరో ఫేర్ టిక్కెట్ జారీ చేసి పథకాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. తొలిగా గుంటూరు నుంచి తెనాలి వయా సంగంజాగర్లమూడి, నారాకోడూరు, అంగలకుదురు మార్గంలో ప్రయాణించే బస్సును ప్రారంభించారు. బస్సులో కండక్టర్‌కు ఆధార్ కార్డు చూపి మహిళలు జీరో ఫేర్ టిక్కెట్‌ను సంతోషంగా అందుకున్నారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ప్రయాణాన్ని అందజేసి మహిళా సాధికారితకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ పేద మహిళల జీవితాల్లో ఈ పథకం వెలుగులు నింపుతుందన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇది గొప్పవరమన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళాభ్యుదయమే ధ్యేయంగా చంద్రబాబు సంక్షేమ పథకాలను రూపకల్పన చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జోనల్ డిప్యూటీ సీటీఎం రవికాంత్, డిప్యూటీ సీఎమ్ఈ సత్యనారాయణ, గుంటూరు-2 డిపో మేనేజర్ సీహెచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు - మాచర్లకు రూ.180కు టిక్కెట్ ఉచితం..

మహిళలకు ఉచిత ప్రయాణ పథకంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం తర్వాత గుంటూరు నుంచి మాచర్లకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ టిక్కెట్(రూ.180)లో ఓ మహిళా ఆధార్ కార్డు చూపి జీరో ఫేర్ టిక్కెట్‌ను పొందారు. గుంటూరు- అమరావతి, గుంటూరు- తెనాలి, గుంటూరు- క్రోసూరు పల్లెవెలుగు సర్వీసుల్లో మహిళలు జీరో ఫేర్ టిక్కెట్ తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. దాంతో ఆయా సర్వీసుల్లో మహిళల సందడి నెలకొన్నది.

## ఫార్మసీ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

గుంటూరు (విద్య) ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఫార్మసీ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించి నూతన ఔషధాలను ఆవిష్కరించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య రత్న శీలామణి విజ్ఞప్తి చేశారు చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ (చిప్స్) లో ఆదివారం జరిగిన స్నాతకోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ ఆచార్య కే సురేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాలకు ఔషధాలు పంపిణీ చేసే సత్తా భారత్ మాత్రమే ఉందని అనేక నూతన వ్యాక్సిన్లు ఇక్కడే రూపొందుతున్నాయని అన్నారు. ఫార్మసీ కళాశాలల అసోసియేషన్ డైరెక్టర్ కెవి నారాయణ, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, చిప్స్ కళాశాల కార్యదర్శి డాక్టర్ సిఎన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు.

### సీతారామయ్య హైస్కూల్లో..


ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాటి స్వాతంత్ర్య ఉద్యమం నేటి యువతకు ఆదర్శం అని హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తెలిపారు. శ్రీ పాటిబండ్ల సీతా రామయ్య హైస్కూల్ సీబీఎస్ఈ జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా జాతీయ జెండాను ఆవిష్కరించి, ఎన్‌సీసీ క్యాడెట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ గౌరవాధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ దేవినేని మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణు వర్ధన్, ట్రెజరర్ చేకూరి రామకోటేశ్వరరావు, కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారు, అడ్వకేట్ చిలుకూరి నరేంద్ర, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం

భోజనకుతూహలం

# గడ్డల్ని కరిగించే కంద ఆకులు

సంస్కృతంలో కందకు 'సూరణం', 'వేరు వెల్లకి' అనే పేర్లు ఉన్నాయి. శూరుడిలా పోరాడేది కాబట్టి ఈ దుంపను సూరణం అంటారు. ఆయుర్వేద గ్రంథాల ప్రకారం- కడుపులో పెరిగే గడ్డలు, ఏలిక పాములపై ఇది పోరాడుతుంది. భౌగోళికంగా చూస్తే - కంద మొక్క దక్షిణాదివారి స్వంతం. ఉష్ణ ప్రాంతాల్లో ఎక్కువగా పెరిగే మొక్క ఇది! భారతదేశం మొత్తం మీద తెలుగు నేలపైన పెరిగే కందకు ప్రసిద్ధి ఎక్కువ. పూర్వం వానప్రస్థాశ్రమంలో కంద మూలాలు తింటూ జీవించేవారని చెప్పేవారు. కంద మూలాలంటే సాధారణ అర్థంలో దుంపకూరలని! కంద అనేది సంస్కృత పదం, దుంప అనేది తెలుగు. ఈ రకంగా చూస్తే కంద లాంటి దుంప కూరలు, ఇతర ఉడకబెట్టిన దుంపలు తింటారని అర్థం. ఇక కంద ఆకులు వెడల్పుగా పెద్దవిగా రెమ్మలురెమ్మలుగా ఉంటాయి. వీటిలో ఎ- విటమిన్, ప్రొటీన్లు, ఫైబర్ ఉంటాయి. ఇక కంద వల్ల కలిగే లాభాలేమిటో చూద్దాం..



- కంద ఆకులకు వేడి చేసే స్వభావం ఉంటుంది. అయితే ఈ స్వభావం వల్ల కంద ఆకులు శరీరంలోని ఉన్న దోషాలను పోగొడతాయి. కఫదోషం వల్ల కలిగే వ్యాధులు ఉన్నవారికి ఈ ఆకులను వండిపెట్టవచ్చు.
- ఒకప్పుడు బోదవ్యాధి ఎక్కువగా ఉండేది. ఆ సమస్య ఉన్నవారికి కంద మంచి ఔషధం.
- కంద కాడల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి పొట్టను మృదువుగా చేస్తాయి.
- కంద ఆకులను ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువగా తింటారు. అయితే లేత కంద ఆకులను తింటేనే మంచిది. ముదురు ఆకుల్లో ఆగ్జలైట్ క్రిస్టల్స్ ఎక్కువగా ఉంటాయి. ముదురు ఆకులను నేరుగా తింటే కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. ఒకవేళ ముదురు ఆకులను తినాలనుకొనేవారు ఆకులను శుభ్రపరచి, సన్నగా తరిగి, మజ్జిగలో వేసి బాగా మెత్తపడేదాకా ఉడికిస్తే ఈ క్రిస్టల్స్ తొలగిపోతాయి.

• గంగరాజు అరుణాదేవి

మేకప్

# తళుక్కున మెరవాలంటే...

ముఖ చర్మాన్ని కాన్వాస్‌గా మలిచి, అందంగా తీర్చిదిద్దడమే మేకప్. అందుకోసం కొంత ఓర్పు, నేర్పు అవసరమవుతాయి. నాణ్యమైన ఉత్పత్తులను ఎంచుకోవడం ఒక ఎత్తైతే, వాటిని తగుమాత్రంగా ముఖానికి అద్దుకోవడం మరొక ఎత్తు. మెరుపులీనే తారలా తళుక్కుమనడం కోసం ఇవిగో ఈ మేకప్ కిటుకులు పాటించండి.



**షేపింగ్:** ముఖం కోలగా మలచాలన్నా, గుండ్రంగా తీర్చిదిద్దాలన్నా అందుకు తగిన మేకప్ మెలకువలు అనుసరించాలి. షాడో, బ్రాంజ్, కాంపాక్ట్‌ల షేడ్‌లను ఆచితూచి ఎంచుకుని, అవసరమైన చోటే అద్దుకోవాలి. ముక్కును తీర్చిదిద్దే తీరు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. అలాగే దవడలు, చెవుల దగ్గర డెప్త్‌ను ఏ మేరకు పెంచాలో అంచనా వేయాలి.

**ముడతలు:** నుదురు, పెదవులు, కళ్ల కింది ప్రదేశాల్లో ముడతలు దాచడం కోసం అవసరానికి మించి కన్‌సీలర్ ఉపయోగించకూడదు. సహజసిద్ధమైన లుక్‌ను సొంతం చేసుకోవడం కోసం కళ్ల కింద ఎరుపు రంగు షేడ్‌ను పలుచగా అద్దుకుని, దాని మీద ఫౌండేషన్ అప్లై చేసుకోవాలి. కన్‌సీలర్‌ను పలుచగా అద్దుకుని, ఫౌండేషన్‌లో కలిసిపోయేలా చూసుకోవాలి.

**హైలైట్:** ముఖంలో కనుబొమలు, పెదవులు... ఇలా ప్రతి ఒక్కరి ముఖంలో ఏదో ఒక ఆకట్టుకునే అంశం ఉంటుంది. కాబట్టి ఆ అంశాన్ని సెంటర్ ఆఫ్ అటెన్షన్‌గా చేసి, దానికి తగ్గట్టు ముఖాన్ని మలిచే ప్రయత్నం చేయాలి. ఆకర్షణీయమైన కళ్లు ఉన్నవారు బోల్డ్ లైనర్‌ను ఉపయోగించాలి. పౌట్‌ను గుర్తించడం కోసం ముదురు రంగు లిప్‌స్టిక్ ఎంచుకోవాలి.

**లైట్‌గా మొదలు పెట్టి:** మేకప్ ఉత్పత్తులను వీలైనంత తక్కువగా వాడడం అలవాటు చేసుకోవాలి. కొద్దిగా కన్‌సీలర్‌ను చర్మం మీద అప్లై చేసి బ్రష్‌తో బ్లెండ్ చేసుకోవాలి. ఇంకొద్దిగా అవసరం పడితే, మళ్లీ అప్లై చేసుకోవాలి. అలాగే కన్‌సీలర్‌ను అప్లై చేయడం కోసం డో ఫుట్ అప్లికేటర్‌ను ఉపయోగించాలి.

**ఐ షాడో బ్రష్:** కనురెప్పల మీద ముడతలు ఉంటే, ఫ్లాట్ బ్రష్‌కు బదులుగా ఫ్లఫ్ఫీగా ఉండే బ్రష్ వాడాలి. సన్నని మొన కలిగిన బ్రష్ వాడడం వల్ల షాడో, కనురెప్పల ముడతల్లో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే చివర్లో క్రీజ్ బ్రష్‌తో అదనపు షాడోను తొలగించుకోవాలి.

# పిల్లలు ఆలస్యంగా పడుకుంటున్నారా..?

పిల్లలు నిద్రకు ఉపక్రమించే సమయం, ఎన్ని గంటలు పడుకుంటున్నారనే అంశాలు వారి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారంతోపాటు సరైన నిద్ర కూడా అత్యవసరమని నిపుణులు చెబుతున్నారు. పిల్లలు సమయానికి నిద్రపోవడం వల్ల కలిగే లాభాలు, ఆలస్యంగా పడుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకుందాం...



**సమయానికి నిద్రిస్తే...**

- పిల్లలు రోజూ సరైన సమయానికి నిద్రించడం వల్ల శారీరకంగా వారి ఎదుగుదల బాగుంటుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. నేర్చుకొనే సామర్థ్యం పెరుగుతుంది. హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. తరచుగా ఒత్తిడికి గురికాకుండా భావోద్వేగాల పరంగా నియంత్రణలో ఉంటారు. ఆకలి పెరిగి చక్కగా ఆహారం తినగలుగుతారు. దీనివల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది. ఎటువంటి వ్యాధులు రాకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు.

**ఆలస్యమైతే...**

- నిద్ర సరిపోక కళ్లు, మెదడు అలసిపోతాయి. దీంతో పిల్లలు రోజంతా చిరాకుగా ప్రవర్తిస్తుంటారు. జీర్ణ సమస్యలు, ఆకలి లేకపోవడం, మలబద్ధకం లాంటివి ఎదురవుతాయి. కొంచెం పెద్ద పిల్లలకయితే ఏకాగ్రత కుదరదు. చదివిన అంశాలు గుర్తుండవు. పరీక్షలు సరిగా రాయలేక నిరాశ, ఆందోళనలకు గురవుతూ ఉంటారు. పిల్లలు ఆలస్యంగా పడుకుని, ఆలస్యంగా నిద్రలేస్తుంటే తల్లిదండ్రులు గమనించి ఆ అలవాటును మాన్పించాలి.

**ఏ సమయానికి పడుకోవాలంటే...**

- చిన్న పిల్లలు రాత్రి ఎనిమిదింటికల్లా పడుకోవడం మంచిది. బడికి వెళ్లే పిల్లలు రాత్రి తొమ్మిది లోపు పడుకోవాలి. కనీసం ఎనిమిది నుంచి పది గంటలపాటు నిద్రించడం వారి ఆరోగ్యానికి మంచిది.

వంటిల్లు

కృష్ణునికి అటుకులు, పాలు, మీగడ, వెన్న అంటే ఇష్టమని మనందరికీ తెలుసు. కృష్ణాష్టమి రోజున వీటితో రకరకాల వంటకాలు తయారుచేసి కృష్ణునికి నివేదిస్తూ ఉంటాం. తక్కువ సమయంలో తేలికగా అటుకులతో తయారుచేసే రుచికరమైన నైవేద్యాల గురించి తెలుసుకుందాం...



• పాలు చిలకరించకుండా మరో నాలుగు చెంచాల నెయ్యి వేసి చేస్తే లడ్డూలు చాలా రోజుల వరకు నిల్వ ఉంటాయి.

# అల్లరి కృష్ణునికి అటుకుల నైవేద్యం..!

## అటుకుల లడ్డు

**కావాల్సిన పదార్థాలు**

అటుకులు- రెండు కప్పులు, నెయ్యి- అయిదు చెంచాలు, జీడిపప్పు పలుకులు- కొన్ని, బాదం పలుకులు- కొన్ని, ఎండు కొబ్బరిపొడి- రెండు చెంచాలు, యాలకులు- మూడు, తురిమిన బెల్లం- ముప్పావు కప్పు, కాచి చల్లార్చిన పాలు- మూడు చెంచాలు

**తయారీ విధానం**

- స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో అటుకులు వేసి దోరగా వేయించి పళ్లెంలోకి తీయాలి. వాటిని చల్చార్చాలి. స్టవ్ మీద పాన్ పెట్టి రెండు చెంచాల నెయ్యి వేసి వేడిచేయాలి. అందులో జీడిపప్పు పలుకులు, బాదం పలుకులు వేసి ఎర్రగా వేయించాలి. తరవాత ఎండు కొబ్బరి పొడి వేసి బాగా కలిపి స్టవ్ మీద నుంచి దించాలి.
- మిక్సీలో చల్లారిన అటుకులు, యాలకులు వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. తరవాత బెల్లం తురుము వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని జీడిపప్పు-బాదం పలుకుల మిశ్రమంలో వేసి బాగా కలపాలి. అందులో మూడు చెంచాల నెయ్యి వేసి కొద్దికొద్దిగా పాలు చిలకరిస్తూ ముద్దలా కలపాలి. ఈ మిశ్రమాన్ని చేత్తో కొద్దికొద్దిగా తీసుకుంటూ లడ్డూలు చుట్టుకోవాలి. అంతే..! కృష్ణునికి ఎంతో ఇష్టమైన అటుకుల లడ్డు రెడీ..!

• అటుకులను చిన్న మంట మీద నెమ్మదిగా వేయించుకోవాలి. లేదంటే తొందరగా మాడిపోతాయి.

## అటుకులు పెసరపప్పు పాయసం

**కావాల్సిన పదార్థాలు**

అటుకులు- ఒక కప్పు, పెసరపప్పు- అర కప్పు, బెల్లం- ఒకటింబావు కప్పులు, నెయ్యి- నాలుగు చెంచాలు, కాచి చల్లార్చిన పాలు- మూడు కప్పులు, యాలకుల పొడి- అర చెంచా, కొబ్బరి ముక్కలు- కొన్ని, జీడిపప్పు పలుకులు- కొన్ని, బాదం పప్పులు- కొన్ని, కిస్‌మిస్‌లు- కొన్ని, నీళ్లు- తగినన్ని

**తయారీ విధానం**

- స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి అందులో పెసరపప్పు వేసి దోరగా వేయించి మరో గిన్నెలోకి తీయాలి. అందులో నీళ్లు పోసి పెసరపప్పును రెండుసార్లు కడగాలి. తరువాత రెండు కప్పుల నీళ్లు పోసి పావుగంటసేపు నానబెట్టాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో బెల్లం వేసి పావుకప్పు నీళ్లు పోయాలి. బెల్లం పూర్తిగా కరిగిన తరవాత స్టవ్ మీద నుంచి దించి మరో గిన్నెలోకి వడబోయాలి. స్టవ్ మీద పాన్ పెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి వేడిచేయాలి. అందులో కొబ్బరి ముక్కలు, జీడిపప్పు పలుకులు, బాదం పప్పులు, కిస్‌మిస్‌లు వేసి ఎర్రగా వేపి పళ్లెంలోకి తీసుకోవాలి. తరువాత అటుకులు వేసి, దోరగా వేయించి మరో పళ్లెంలోకి తీయాలి. అదే గిన్నెలో నానబెట్టిన పెసరపప్పును నీళ్లతో సహా వేసి ఉడికించాలి. మధ్యలో ఒక చెంచా నెయ్యి వేసి కలపాలి. పెసరపప్పు మెత్తగా ఉడికిన తరువాత వేయించిన అటుకులు వేసి కలపాలి. రెండు నిమిషాల తరువాత పాలు పోసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అయిదు నిమిషాలు ఉడికించి స్టవ్ మీద నుంచి దించాలి. తరవాత బెల్లం నీళ్లు పోసి కలపాలి. మళ్లీ గిన్నెను స్టవ్ మీద పెట్టి రెండు నిమిషాలు మిశ్రమాన్ని ఉడికించాలి. అదే సమయంలో... వేయించి పెట్టుకున్న కొబ్బరిముక్కలు, జీడిపప్పు, బాదం పప్పులు, కిస్‌మిస్‌లతోపాటు యాలకుల పొడి వేసి కలిపి స్టవ్ మీద నుంచి దించాలి. అంతే! కమ్మని అటుకులు-పెసరపప్పు పాయసం నైవేద్యానికి రెడీ!



• పాయసాన్ని జారుగా ఉన్నప్పుడే స్టవ్ మీద నుంచి దించాలి. అది చల్లారిన తరవాత కొద్దిగా గట్టిపడుతుంది.

• బెల్లం నీళ్లు పూర్తిగా చల్లారిన తరవాతనే పాలు-అటుకులు-పెసరపప్పు మిశ్రమంలో కలపాలి. లేదంటే పాలు విరిగిపోవచ్చు.

- అటుకుల్లో ఎ, బి, సి, కె విటమిన్లతోపాటు ప్రోటీన్లు, పిండిపదార్థాలు, ఐరన్, పీచుపదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అటుకులను తరచూ తినడం వల్ల నీరసం తగ్గుతుంది. రక్తహీనత, జీర్ణ సమస్యలు, గుండె జబ్బులు దరిచేరవు. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. అటుకుల్లో క్యాలరీలు, కొవ్వులు ఉండవు కాబట్టి ఎక్కువగా తిన్నప్పటికీ శరీరం బరువు పెరగదు. ఇవి త్వరగా జీర్ణమవుతాయి. అందుకే అటుకులను పిల్లలు, వృద్ధులు, గర్భిణులకు బలవర్థకమైన ఆహారంగా నిపుణులు సూచిస్తున్నారు.

సంకల్పం

# నాట్యం... పరవశం

**మూడు గంటలు భరతనాట్యం... మధ్యలో పావుగంట విరామం...**
**అలా ఏకధాటిగా 170 గంటల ప్రదర్శన..! సాధ్యమేనా..? అందరిదీ ఇదే సందేహం.**
**కానీ... అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించింది ఇరవయ్యేళ్ల రెమోనా ఎవెట్టే పెరీరా.**
**అమ్మ అండతో... స్నేహితులు, సన్నిహితుల ప్రోత్సాహంతో... ఈ మెగా ఫీట్‌ను దిగ్విజయంగా ముగించి...**
**'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన రెమోనా కథ ఇది.**



"మాటల్లో చెప్పలేని భావాలను నాట్యంతో వ్యక్తీకరించవచ్చు. సంప్రదాయ నృత్యంలోని గొప్పదనం అదే. కాళ్లకు గజ్జె కట్టి, శరీరం లయబద్ధంగా కదులుతున్నప్పుడు నన్ను నేను మరిచిపోతాను. నర్తిస్తున్నంతసేపూ ఏదో తెలియని పరవశానికి లోనవుతాను. నేను అమితంగా ఇష్టపడింది, తొలిసారి ప్రేమలో పడింది భరతనాట్యంతోనే. కర్ణాటక రాష్ట్రం మంగళూరు నగరం మాది. ఊహ తెలియనప్పుడే మా అమ్మ నన్ను తీసుకువెళ్లి భరతనాట్యం గురువుకు అప్పగించింది. ఇక అప్పటి నుంచీ నాకు అదే లోకం అయిపోయింది. దీని వెనుక ఒక చిన్న కథ ఉంది. సంప్రదాయ నృత్యం అభ్యసించాలని మా అమ్మ ఎన్నో కలలు కన్నది. కానీ సామాజిక కట్టుబాట్ల పేరుతో ఇంట్లోవాళ్లు అనుమతించలేదుట. అందుకే నాకు కళలు నేర్పించాలని నిర్ణయించుకుంది. కానీ భరతనాట్యం వైపు వెళ్లమని తను నన్ను బలవంతం పెట్టలేదు. దీంతోపాటు పెయింటింగ్, ఇతర నాట్య రీతులు కూడా ఆరంభంలో సాధన చేశాను. అయితే ఎందుకో తెలియదు... అన్నిటికంటే నన్ను భరతనాట్యమే అమితంగా ఆకర్షించింది.

**ఆలోచన అలా వచ్చింది...**

ఆరంభం నుంచీ మా గురువు శ్రీవిద్య మురళీధర్ గారి దగ్గరే నాట్యం అభ్యసిస్తున్నాను. భరతనాట్యం నాకు ఒక సంప్రదాయ నృత్య సాధన మాత్రమే కాదు... భావోద్వేగాల బంధం. ఆధ్యాత్మిక అనుబంధం. నేను వేరు, నాట్యం వేరు కాదు. ప్రస్తుతం నేను బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. విద్య ఎంత ముఖ్యమో కళ కూడా అంతే ముఖ్యం. అందులో ఎప్పుడూ ఏదో కొత్తగా చేయాలని తపిస్తుంటాను. అలా ఒక రోజు ఇన్‌స్టాగ్రామ్ చూస్తుంటే... 'డ్యాన్స్ మారథాన్' అని కనిపించింది. అలాంటిది ఒకటి ఉంటుందని కూడా అప్పటివరకు నాకు తెలియదు. ఆశ్చర్యం కలిగింది. నన్ను బాగా ఆకర్షించింది. 'నేను ఎందుకు ప్రయత్నించకూడదు' అనిపించింది.

**అనుకున్నది 24 గంటలే... కానీ...**

ఎప్పుడైతే ఆలోచన వచ్చిందో వెంటనే కార్యరంగంలోకి దిగాను. డ్యాన్స్ మారథాన్‌కు సంబంధించిన అప్లికేషన్ మా కాలేజీవాళ్లు తెప్పించారు. ముందుగా అనుకున్నది 24 గంటల మారథాన్. కానీ అప్లికేషన్ నింపుతుంటే... 170 గంటలు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఆ సంఖ్య నా మదికి ఎలా తట్టిందో తెలియదు. దరఖాస్తులో రాసే ముందు అమ్మకు చెప్పాను. తను అవాక్కయింది. కాసేపటికి తేరుకొని... 'అంటే ఎన్ని రోజులు' అని అడిగింది. 'సుమారుగా ఏడు రోజుల రెండు గంటలు' అన్నాను. ఆశ్చర్యంగా నా వైపు చూస్తూ... 'నిజంగానే చేద్దామనుకొంటున్నావా' అంటే... 'అవును' అని బదులిచ్చాను. మరో ఆలోచన లేకుండా... 'అయితే నా మద్దతు నీకు ఉంటుంది' అంది అమ్మ.



**ప్రత్యేక సన్నాహకాలు లేకుండానే...**

ఈవెంట్‌కు కొన్ని వారాల ముందే 170 గంటలు నాన్‌స్టాప్‌గా భరతనాట్య ప్రదర్శన ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. దాంతో సన్నాహకాలకు ఎక్కువ సమయం లేకుండా పోయింది. అయితే నా మనసులో ఒకటే అనుకున్నా... 'వారం రోజుల పాటు నిద్ర ఉండదు. కనుక దానికి ముందు బాగా నిద్ర పోవాలి' అని. ఈ మారథాన్ కోసం నేను సన్నద్ధమైంది ఏదైనా ఉందంటే... అది కంటి నిండా కునుకు తీయడమే. చివరకు ఈవెంట్ రోజు, అంటే జూలై 21 వచ్చేసింది. ప్రదర్శన మొదలుపెట్టాను. మా కాలేజీ ఆడిటోరియంలోనే. నాకు తెలుసు... మొదటిరోజు హాయిగానే సాగిపోతుందని. మూడో రోజు నుంచి కష్టపడాల్సి వస్తుందని అనుకున్నా. కానీ నా అంచనాలు తలకిందులు అయ్యాయి. తొలి రోజే ఆపేద్దామనుకున్నా. అమ్మ 'నువ్వు చేయగలవు' అని ఆత్మవిశ్వాసం నింపింది. ఆడిటోరియంలో నా స్నేహితులు, స్థానికులు, అధ్యాపకులు... అందరూ నాకు అండగా నిలిచారు. నాకు నిద్ర వచ్చినప్పుడల్లా... చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ ఉత్సాహపరిచారు. మూడు గంటల నాట్యం... మధ్యలో పావుగంట విరామం. ఎక్కువగా అరటి, ఆపిల్, జామపండ్లు, కొబ్బరి నీళ్లతోనే సరిపెట్టుకున్నా. నిద్ర మరీ ముంచుకొస్తే ఒకటి రెండు సిప్‌లు కాఫీ. రాత్రి అయ్యేసరికి విపరీతమైన వెన్ను, కాళ్ల నొప్పులు. తట్టుకోలేక కళ్లల్లో నీళ్లు తిరిగేవి. అన్నిటి కంటే పెద్ద సవాలు... నిద్ర ఆపుకోవడం. అన్నిటినీ భరించాను. అందరి సహకారంతో జూలై 28న విజయవంతంగా మారథాన్ ముగించాను.

**అమ్మ లేకపోతే నేను లేను...**

నా జీవితంలోనే కాదు... నా ఈ నాట్య ప్రయాణంలోనూ మా అమ్మ పాత్ర ప్రముఖమైనది. వెల కట్టలేనిది. నా ప్రతి దశలో తోడై, అడుగడుగునా ప్రోత్సహిస్తూ వస్తోంది. అంతేకాదు... నాట్య ప్రదర్శనకు అవసరమైన దుస్తులు తనే డిజైన్ చేసి, కుడుతుంది. అమ్మ నా నిశ్శబ్ద భాగస్వామి. నన్ను నలుగురిలో గొప్పగా నిలబెట్టడానికి అహర్నిశలూ కష్టపడుతుంది. తను లేకపోతే నేను లేను. నా మారథాన్ సమయంలో అమ్మ కూడా నిద్ర పోలేదు. సరిగ్గా తినలేదు. నిరంతరం నన్ను అంటిపెట్టుకొనే ఉంది.

**సరికొత్త రికార్డు...**

నా ప్రదర్శన 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నమోదైంది. ఇది నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రికార్డు నెలకొల్పాననే ఆనందం కన్నా... అంత పెద్ద లక్ష్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగాననేదే నాకు ఎక్కువ సంతృప్తిని ఇస్తోంది. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం నాకు ఇదే మొదటిసారి కాదు. గతంలో పిల్లలకు ఇచ్చే అత్యున్నత అవార్డు... 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను నరేంద్ర మోదీ చేతుల మీదుగా అందుకున్నాను. నేను ఎక్కడ ఉంటే అక్కడ భరతనాట్యం ఉండేలా కృషి చేస్తాను. ప్రస్తుతం ట్రాన్స్‌జెండర్స్ పిల్లలకు నృత్యం నేర్పిస్తున్నాను. భరతనాట్యంలో పీహెచ్‌డీ చేయాలనేది నా కల. తద్వారా ఈ కళారూపాన్ని మరింత లోతుగా అర్థంచేసుకొనే అవకాశం లభిస్తుంది కదా."

# వ్యక్తిగత గౌరవం పెరిగేలా...

మనం వ్యక్తిగతంగా ఎదగడానికి మన అలవాట్లే దోహదం చేస్తాయి. ఒక్కోసారి తెలిసీ తెలియక చేసే పొరబాట్లు నలుగురిలో నగుబాటుకి గురిచేస్తూ ఉంటాయి. అలాకాకుండా సమాజంలో ఉన్నతంగా నిలవాలంటే ఏవిధంగా మెలగాలో తెలుసుకుందాం...

- కొంతమంది వ్యక్తిగతమైన ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ ఉంటారు. గంట గంటకూ కామెంట్లు, లైక్‌లు చూస్తూ ఉంటారు. అనుకున్నట్లు జరిగితే సంతోషమే. కానీ అలా కానిపక్షంలో భావోద్వేగాల మీద నియంత్రణ కోల్పోతూ ఉంటారు. దీనివల్ల మానసికంగా అశాంతి, అసహనం, కోపం పెరుగుతాయి. ఇవి వ్యక్తిగత గౌరవాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే సామాజిక మాధ్యమాల్లో గడపడాన్ని తగ్గించుకోవాలి.
- కొంతమంది ఎప్పుడూ ఎదుటివారిలో తప్పులు వెతుకుతూ ఉంటారు. చిన్న చిన్న అంశాలనే పెద్దవిగా చేసి అనవసరమైన గందరగోళం సృష్టిస్తూ ఉంటారు. అలాకాకుండా తప్పు అనిపించిన అంశాన్ని నేరుగా మృదువుగా చెప్పడం మంచిది. దీనివల్ల నలుగురిలో సానుకూలంగా వ్యవహరించడం అలవడుతుంది.



- వాయిదా వేసే ధోరణి చాలామందిలో కనిపిస్తూ ఉంటుంది. మీటింగ్ లేదా ఫంక్షన్‌కి వస్తానని చెప్పి ఆఖరు నిమిషంలో రానని చెప్పడం, చేయాల్సిన పనులను ఎప్పటికప్పుడు వాయిదా వేయడం లాంటివి వ్యక్తిగత గౌరవాన్ని తగ్గిస్తాయి. కాలయాపన చేయకుండా క్రమశిక్షణతో మెలగడం అలవాటు చేసుకోవాలి.

# గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు





తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో పంద్రాగస్టు వేడుకల్లో జెండా ఆవిష్కరిస్తున్న డీఎస్పీ మురళీ కృష్ణ, సీఐలు, సిబ్బంది



సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎంటీఎంసీ కమిషనరు ఎస్ అలీమ్‌బాషా

## వందల కోట్లతో మంగళగిరి అభివృద్ధి

● నగర కమిషనరు అలీమ్‌బాషా

మంగళగిరి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలో రూ.వందల కోట్ల వ్యయంతో పలు చారిత్రాత్మకమైన అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని నగర కమిషనరు అలీమ్‌బాషా చెప్పారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎంటీఎంసి కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ వచ్చే స్వాతంత్ర్య దినోత్సవంనాటికి మంగళగిరి రూపు రేఖలు పూర్తిగా మారబోతున్నాయన్నారు. రూ 450 కోట్ల భారీ వ్యయంతో నగరానికి సమగ్ర కృష్ణాజలాల పథకాన్ని అందించబోతున్నామన్నారు.అనంతరం ఉత్తమ సేవలను అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనరు శకుంతల, డిప్యూటీ కమిషనరు పి శ్రీనివాసరావు, డీసీపి అశోక్ పాల్గొన్నారు.

## సంక్షిప్తం..

● మంగళగిరి: చేనేతవర్గాలకు, చేనేత రంగం అభివృద్ధికి దామర్ల రమాకాంతరావు స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అఖిల భారత పద్మశాలీయ సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ దామర్ల రమాకాంతరావు 111వ జయంతిని పురస్కరించుకుని పోలేరమ్మ గుడి పక్కనల గల మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

● తాడేపల్లి టౌన్: పట్టణంలోని విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీమాన్ పురాణం వెంకటాచార్యులు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో గురువులు, వేద విద్యార్థులు అర్చకులు భక్తులు, పాల్గొన్నారు.

● తాడేపల్లి: పెనుమాక పిఏసిఎస్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన కళ్ళం శివగోవిందరెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. నెమలికంటి శ్రీనివాసరావు, సిగిరిశెట్టి రమాదేవిలు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

● ప్రత్తిపాడు: నిమ్మగడ్డవారిపాలెం సొసైటీ చైర్మన్‌గా ప్రత్తిపాడుకు చెందిన మల్లం రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు సభ్యులుగా సాదినేని మల్లేశ్వరరావు, లలితకుమారి బాధ్యతలు స్వీకరించారు.

● ఫిరంగిపురం: అమర జీవుల త్యాగ ఫలమే దేశ స్వాతంత్ర్యమని తహసీల్దార్ జే ప్రసాదరావు అన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సహేల నర్గీస్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.

● తుళ్లూరు: ఎంఈవో-1గా ఎస్.అజయ్ కుమార్ తుళ్లూరులోని మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## లయోలా పబ్లిక్ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు

మేడికొండూరు, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూలులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రాములు ముఖ్యఅతిధిగా జాతీయ జెండా ఎగుర ఎగురవేసి ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

**మేడికొండూరులో ....**

స్వాతంత్ర్య వేడుకలు మేడికొండూరు మండలంలో విద్యాలయాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జండాను ఆవిష్కరించారు. పేరేచర్లలో పంచాయితీ కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు నిర్వహించారు.

## ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంసలు

మంగళగిరి సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు లభించాయి. గుంటూరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో గుంటూరు నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ, మంగళగిరి రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకటేష్‌లు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మంగళగిరిలోని రాష్ట్ర ఆబ్కారీ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఈ.మారయ్యబాబు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్, డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



మంత్రి లోకేశ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంపీడీవో యుగకీర్తి - కాకుమాను



తాడేపల్లి తహసీల్దారు సీతారామయ్యకు గుంటూరులో ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి లోకేశ్ - తాడేపల్లి

# అట్టహాసంగా స్త్రీశక్తి పథకం ప్రారంభం



ఉండవల్లి కూడలిలో టిడిపి శ్రేణుల సందడి

తాడేపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకంలోని స్త్రీశక్తి మహిళా ఉచితబస్సు కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, మంత్రి నారా లోకేశ్ ప్రజలు, అధికారుల సమక్షంలో శుక్రవారం శ్రీకారం చుట్టారు. బస్సు ఉండవల్లి గుహల నుంచి ఉండవల్లి కూడలి, బోటుయార్డు, భరతమాత సర్కిల్, జగన్ ఇంటి సమీపం గుండా ఎన్ఎస్ 16 జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంకు కనకదుర్గమ్మ వారధి మీదుగా విజయవాడ చేరుకుంది. ఈ సందర్భంగా ప్రతి సెంటర్‌లోనూ మహిళా ఉచిత బస్సుకు స్థానిక ప్రజలు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పలుచోట్ల బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.

**ఉచిత బస్సు పథకం మహిళలకు వరం**
**- బొర్రా కృష్ణవందన, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు**

ఉచిత బస్సు పథకం మహిళలకు వరం అని తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన వ్యాఖ్యానించారు. తాడేపల్లి మండలం ఉండవల్లి నుంచి మహిళా ఉచితబస్సు బయలుదేరడం శుభకరమన్నారు. స్త్రీశక్తి కార్యక్రమం వల్ల మహిళల్లో వందరెట్లు శక్తి పెరిగిందన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు సెక్యూరిటీ, నగదు ఆదా అవుతుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తుందన్నారు.

**మహిళలకు ఎంతో ఆసరా**
**- తన్నీరు సుబ్బాయమ్మ, ఉండవల్లి**

ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఆసరా అని ఉండవల్లికి చెందిన తన్నీరు సుబ్బాయమ్మ వ్యాఖ్యానించారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు నెలలో కనీసం రూ.2 వేలు అయినా మిగులుతాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు సౌకర్యం కల్పించి, ప్రభుత్వం మహిళా పక్షపాతిగా నిలిచిందన్నారు. ఉండవల్లి నుండి ఉచిత బస్సు బయలుదేరడం ఆనందకరంగా ఉందన్నారు.



స్త్రీశక్తి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని పెదవడ్లపూడి నుంచి విజయవాడకు భారీ బైకు ర్యాలీతో తరలివెడుతున్న మంగళగిరి ఏఎంసీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్

- ఆంధ్రజ్యోతి, మంగళగిరి

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

మంగళగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో కమాండెంట్ కే.నగేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్లు యు.రవి, హనుమంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రాంగణంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహంతెం శాంతాసింగ్ జాతీయ జెండాను ఎగురవేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మంగళగిరి ఆటోనగర్‌లో రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో కమిషనర్ నిశాంత్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో నేతలు మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏఎంసీ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ జాతీయ జెండాను ఎగురవేశారు. మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.



ఉండవల్లి నివాసంలో జెండా ఆవిష్కరిస్తున్న నారా భువనేశ్వరి

## జాతీయ జెండా ఆవిష్కరించిన భువనేశ్వరి

తాడేపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మంగళగిరి కోర్టులో పతాకావిష్కరణ చేస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సురేష్‌బాబు

## మంగళగిరి కోర్టులో...

మంగళగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి కోర్టుల ప్రాంగణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కె.సురేష్‌బాబు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శివరామ్‌ప్రసాద్, కురగంటి రమేష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఉండవల్లి బస్టాప్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పవన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు శాలువాలను కప్పి సాదరస్వాగతం పలుకుతున్న మంత్రి నారా లోకేశ్

## శాలువాలతో అతిధులకు లోకేశ్ స్వాగతం

మంగళగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తాను దేశ విదేశాలలో ఎక్కడికి వెళ్లినా...ఏ అతిరథ మహారథులను కలిసినా...వారిని మంగళగిరి చేనేత వస్త్రాలతోనే సత్కరిస్తానంటూ చెప్పిన మాటలను మంత్రి నారా లోకేశ్ మరోమారు ఆచరించి చూపారు. ఉండవల్లిలో స్త్రీశక్తి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించేందుకు ఉండవల్లి గుహాలయాల వద్ద నుంచి ఆర్టీసి బస్సులో విజయవాడ బయలుదేరేందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని అధికారులు రూపొందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3:15 గంటలకు ఇక్కడినుంచి బస్సు బయలుదేరాల్సివుండగా స్థానిక శాసనసభ్యుని హోదాలో ముందుగా అక్కడికి చేరుకున్న లోకేశ్ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బీజేపి రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రభృతులకు మంగళగిరి చేనేతతో రూపొందించిన శాలువాలను కప్పి వారిని ఘనంగా స్వాగతించారు.



దుగ్గిరాల యార్డులో జెండా ఆవిష్కరణలో చైర్‌పర్సన్ ఝాన్సీరాణి, ఎంపీపీ జబీన్, శ్రీఅనిత

## దుగ్గిరాలలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం

దుగ్గిరాల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాల్లోని ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ షేక్ జబీన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఐ. సునీత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటరవి, మండల తె.దే.పా కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, రైలుపేటలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద జాతీయపతాకాన్ని రాష్ట్రవాణిజ్యవిభాగ ప్రధానకార్యదర్శి గూడూరు వెంకట్రావు ఆవిష్కరించారు. బీజేపీ స్థూపం వద్ద జాతీయపతాకాన్ని యార్డుడైరెక్టర్ కొంగర జోగేంద్రప్రసాద్, తాడిబోయిన వెంకట్రావు, దుగ్గిరాల బాలికలహైస్కూల్‌లో హెచ్‌ఎం ఎస్. శోభాదేవి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. పలుగ్రామాల్లోని పంచాయతీకార్యాలయాల్లో ఆయాగ్రామాల సర్పంచ్‌లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

● తాడేపల్లి/తాడేపల్లి టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం, పట్టణంలో శుక్రవారం ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సీతారామయ్య పతాకావిష్కరణ చేసి గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పతాకావిష్కరణ చేశారు. పెనుమాక పిఏసిఎస్ సొసైటిలో సొసైటి అధ్యక్షుడు కళ్లం శివగోవిందరెడ్డి జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

● తుళ్లూరు: మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రవేటు కార్యాలయాలు, పాఠశాలలో శుక్రవారం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో డియస్పీ మరళీ కృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో సీఐ- 1 కొంకా శ్రీనివాసరావు, సీఐ-2 అంజియ్య, ఎస్సైలు, ఎస్సైలు , సిబ్బంది, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. తుళ్లూరు తహసీల్దార్ హరిబాబు, ఎంపడివో శిల్పా, ఎంఈవో రాజశేఖర్, తమ కార్యాలయాల ముంగిట త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.

● తాడికొండ: లాం, మోతడక గ్రామాల్లోని చలపతి ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న చలపతి విద్యాసంస్థల అధినేత వై.వీ.ఆంజనేయులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలు

కాకుమాను, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు, అలాగే పంచాయతీ కార్యాలయాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్‌బేగం, ఉప ఎంపీపీ కపిల్ దేవ్, ఎంపీటీసీ పరమేశ్వరరావులతో కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకట స్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పృథ్వీ ఏకనాథ్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శివకుమారిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

● పెదనందిపాడు, ఆగష్టు, 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కార్యాలయాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేనాప్రియ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, పోలీసుస్టేషన్లో ఎస్ఐ మధు పవన్, నాగులపాడు మార్కెట్‌యార్డులో ఏఎంసీ చైర్మన్ బొందలపాటి అమరేశ్వరి, ఎంఈవో కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంఈవో కేఎఫ్ కెనడీ, పీపీఎస్ కళాశాల, నంది పాఠశాలలో పారిశ్రామికవేత్త నల్లమోతు రత్తయ్య, శ్రీనివాసా పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు జాతీయ జెండాలు ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు.

● ప్రత్తిపాడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రత్తిపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్వాతంత్రం సాధించడానికి ఆనాడు ఎందరో త్యాగమూర్తులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అన్నమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరహరిలు జాతీయ జండాలను ఎగుర వేశారు.



కాకుమానులో జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకటస్వామి, వీఆర్వోలు, తదితరులు

**పశు వైద్యాధికారికి ఉత్తమ సేవకు ప్రశంసా పత్రం**

● ఫిరంగిపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నుదురుపాడు పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ పీర్ అహ మ్మ ద్ కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కే సత్యనారాయణ, పీర్ అహమ్మద్‌లు అభినందించారు.

## ఆ త్యాగాలు వృథా కారాదు!

● రిటైర్డ్ ఎయిర్ కమోడోర్ సుధీర్ కుమార్
● 'అపర్ణ'లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

తాడేపల్లి టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు చేసిన త్యాగాలు వృథా కారాదని... ఆ విలువలు కాపాడుకోవాలని రిటైర్డ్ ఎయిర్ కమోడోర్ సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. ఇంటి నుంచి దేశ పరిపాలన దాకా ప్రతి వ్యవస్థలో, ప్రతి దశలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలన్నారు. శుక్రవారం కుంచనపల్లిలోని 'అపర్ణా అమరావతి వన్' గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సుధీర్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. దేశ రక్షణలో నేరుగా పాల్గొనే అవకాశం లభించడం అదృష్టమని, తమ పిల్లలను రక్షణ దళాల్లో చేరేలా ప్రోత్సహించాలని ఆర్మీ, నేవీలో వివిధ హోదాల్లో సేవలు అందించిన రిటైర్డ్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపర్ణా అమరావతి వన్ రెసిడెంట్స్ సొసైటీ ప్రెసిడెంట్ కేతు మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు, పెద్దసంఖ్యలో నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఎయిర్ కమోడోర్ సుధీర్ కుమార్

## హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

● ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భారమైనా ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అట్టహాసంగా తుళ్లూరులోని ఆర్టీసీ బస్సు స్టాండ్ నుండి మహిళలకు ఉచిత ప్రయాణమైన స్త్రీశక్తి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు చల్లి ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. గుంటూరు డిపో మేనేజర్ కృష్ణారావు, పూలబొకే అందజేసి ఎమ్మెల్యేని ఆహ్వానించారు.ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. మహిళలతో పాటు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పెదపరిమి వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ తుళ్లూరు గ్రామ అధ్యక్షుడు కాటా అప్పారావు, మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్, రాష్ట్ర నాయకులు దామినేని శ్రీనివాసరావు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తాడికొండ: మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న వైవీ ఆంజనేయులు



స్త్రీ శక్తి పథకాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న బూర్ల రామాంజనేయులు

## స్త్రీ శక్తి పథకంతో మహిళల సాధికారత

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): మహిళల సాధికారత కోసమే కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి పథకాన్ని స్థానిక స్వర్ణభారతీ నగర్ వద్ద ఆయన జెండాను ఊపి ఘనంగా ప్రారంభించారు. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లోని హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే దీపం, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళా పక్షపాతిగా చంద్రబాబు నాయుడు ఉంటున్నారని అన్నారు. స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ప్రతి మహిళకు నెలకు దాదాపు రూ 2 నుంచి 4 వేల వరకు ఆదా జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో చిరు వ్యాపారులకు, ఉద్యోగులకు మహిళలకు ఈ పథకం వరమన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటి ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి ఐదు రకాల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, కన్నా రవి దేవరాజు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాడు యార్డు చైర్మన్ బోందలపాటి అమరేశ్వరి, కార్పొరేటర్లు నూకవరపు బాలాజీ, స్మిత పద్మజ, చల్లా రాజ్యలక్ష్మీ, నాయకులు కామేపల్లి శివకుమారి, నర్మాదా, రావిపాటి రామారావు, బుర్రి సురేష్, గంధం సురేష్, ఘంటసాల సోమశేకర్, మురళి, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక విద్యానగర్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కూటమి నాయకులు, కార్యకర్తలతో బూర్ల రామాంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలమే.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యమని అన్నారు. స్వాతంత్రోద్యమ లక్ష్య సాధనలో భాగంగానే చంద్రబాబు నాయుడు పీ -4 అనే కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారన్నారు. దీంతో రాష్ట్రంలో సమూలంగా పేదరికాన్ని నిర్మూలన చేయగలగుతామని తెలిపారు.

● స్థానిక విద్యానగర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 46 కుటుంబాలకు రూ 48,18,431 విలువ కల్గిన చెక్కులను ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆనారోగ్యం బారీన పడిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదన్నారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



గుండిమెడ నుండి ర్యాలీగా వెళుతున్న కిరణ్ తదితరులు

## సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ధ్యేయం

తాడేపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తాడేపల్లి మండలం టిడిపి మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ అన్నారు. శుక్రవారం స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమ ప్రారంభానికి గుండిమెడ నుండి కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది ఆటోలు, కార్లలో ర్యాలీగా బయలుదేరి ఉండవల్లి చేరుకుని సీఎం, డిప్యూటి సీఎం, మంత్రి లోకేశ్ తదితరులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 80 శాతం హామీలను సంక్షేమ పథకాలను అమలు చేసి మాట నిలబెట్టుకుందన్నారు. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనేది మంత్రి నారా లోకేశ్ ధ్యేయమన్నారు.



బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి

## విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే సుజనాచౌదరి

పెదనందిపాడు,ఆగష్టు, 15(ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు కళాశాలలో పాలకవర్గం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని మాజీ ఎంపీ, రాజ్యసభ సభ్యుడు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో ఎంపీ ల్యాడ్స్, దాతల సహకారంతో రు.75లక్షలతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుజనాచౌదరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశంకోసం ప్రాణాలర్పించి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి కళాశాలలను స్థాపించడం వలన ఇక్కడ చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రపంచ నలుమూలల స్థిరపడ్డారన్నారు. అనంతరం సుజనాచౌదరి, నల్లమోతు రత్తయ్యలను పాలకవర్గ సభ్యులు దుశ్శాలువా, మెమెంటోలత ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నర్రా బాల కృష్ణ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



## బీరు సీసాతో దాడి.. ఒకరికి గాయాలు

తెనాలి రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బీరు సీసాతో దాడిచేసిన ఘటన మండలంలోని గుడివాడ శివారు పంట పొలాల్లో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కొలకలూరు గ్రామానికి చెందిన ఉన్నం విజయబాబు అలియాస్ చిన్నజాను రియల్ ఎస్టేట్ ఏజెంట్. శుక్రవారం అదే గ్రామానికి చెందిన అతడి స్నేహితుడు మద్యం తాగేందుకు విజయబాబును పిలవడంతో గుడివాడ పంట పొలాలకు వెళ్లాడు. అక్కడ మద్యం తాగిన అనంతరం అతని స్నేహితుడు మరి కొందరు బీరు బాటిల్‌తో దాడిచేయటంతో గొంతుపై గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



తెనాలిలో జెండా ఎగురవేస్తున్న న్యాయమూర్తి శ్రీనివాసులు



పొన్నూరు: కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకానికి వందన సమర్పణ చేస్తున్న మెజిస్ట్రేట్ పవన్ కుమార్ తదితరులు

# మువ్వన్నెల జెండా రెపరెపలు

తెనాలి అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మువ్వన్నెల జెండా వినువీధిలో రెపరెపలాడింది. పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థలు ఆధ్వర్యంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన జాతి నేతలకు నివాళులర్పించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సంజన సింహ జాతీయ పతాకం ఎగురవేసి జెండా వందనం చేశారు. స్వాతంత్ర్యాన్ని ఎన్నో త్యాగాలకోర్చి అందించిన మహానుభావులను నిత్యం స్మరించుకోవాలన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రి స్కూల్‌లో తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ పతాకం ఎగురవేశారు. విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి మెండుగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. పలువురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. ఫిజియోథెరపీ వైద్యులు వెంకట్‌కుమార్, విష్ణుప్రియ ఆరోగ్య అంశాలపై ప్రసంగించారు. జి.నారాయణరావు, నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో జాతి నేతలకు నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు పెండేల సుబ్బారావు, గుర్రం భాస్కర సుధీర్, గోనుగుంట్ల శ్రీనివాసరావు, గుప్తా, రామచంద్రరావు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. షాలేంరాజు, హనుమంతరెడ్డి, సుద్దపల్లి మురళీధర్, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు. స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సీనియర్ స్వర్ణకారులను సన్మానించారు. కె.రవికుమార్, ముంతా దుర్గా, భద్రయ్య, సాంబశివరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఐతానగర్ రావిచెట్టు సెంటర్‌లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. రవికుమార్, సైమన్, కనకాంబరం, ఇశ్రాయేలు, రాజు తదితరులు పాల్గొన్నారు. కవిరాజా పార్కులో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ జెండా ఎగుర వేశారు. పూర్ణచంద్రరావు, కోటయ్య, చలమయ్య, రామకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు జాతీయ పతాకం ఎగుర వేశారు. పార్టీ నాయకులు పొన్నూరు శశి, కుమార్, ప్రసాద్, స్టీవెన్, వెంకటేష్ పాల్గొన్నారు. రూరల్ మండల అధ్యక్షుడిగా మల్లవరపు ప్రసాద్‌ను నియమించారు. చేబ్రోలు ప్రెసిడెన్సీ స్కూల్‌లో డైరెక్టర్ వాసిరెడ్డి బన్‌బాబు స్వాతంత్ర్య దినోత్సవ చరిత్రను వివరించారు. స్వాతంత్ర్య పోరాటంలో చేబ్రోలులో పోరాడిన వారు ఎంతో మంది ఉన్నారని చెప్పారు. ఉద్యమానికి ఎంతో మందిని చేబ్రోలు ప్రాంతం అందించిందన్నారు. చీరాల-పేరాల ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ఇక్కడ సమరయోధులదే పైచేయి అని చెప్పారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. గంగానమ్మపేట వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. క్విట్ ఇండియాలో అమరులైన వారి స్తూపాల వద్ద నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, ఎంపీపీ చెన్నకేశవులు, దేసు శ్రీనివాసరావు, తాడిబోయిన రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో నన్నపనేని సుగుణ జాతీయ పతాకం ఎగుర వేశారు. ప్రిన్సిపల్ షీలా, జయప్రకాష్, అశోక్ పాల్గొన్నారు. అరవింద విద్యా కేంద్రంలో సామూహిక ధ్యానం చేశారు. విశ్రాంత ప్రొఫెసర్ బొల్లు లలితానంద ప్రసాద్ పతాకాన్ని ఎగుర వేశారు. పద్మశ్రీ నాగమల్లేశ్వరి, పరుచూరి లావణ్య, వెంకటేశ్వరరావు, నిర్మలకుమారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. జేఎంజే కళాశాలలో త్రీ టౌన్ సీఐ రమేష్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపల్ శాంత, వైస్ ప్రిన్సిపాల్ రోజ్‌లిన్ పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. 4వ వార్డు సచివాలయంలో అడుసుమల్లి వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు. గుప్తా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. పొట్టి శ్రీరాములు ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణలో కమిటీ అధ్యక్షుడు ఎస్.కృష్ణమూర్తి జెండా ఎగుర వేశారు.

● తెనాలి క్రైం: కోర్టు ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎం.ఇందిరాప్రియదర్శిని, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

● కొల్లిపర: మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సిద్ధార్థ పతాకావిష్కరణ చేయగా ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీఅవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో కళాశాల కార్యదర్శి అవుతు కృష్ణారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కోటేశ్వరరావు, కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పిల్లి రాధిక, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ కె. రాజశేఖర్ జాతీయ పతాకాలను ఆవిష్కరణ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

● తెనాలి రూరల్: బ్రిటీష్ దొరల చేతిలో బానిసలుగా ఉన్న దేశ ప్రజలకు విముక్తి కలిగించేలా ఎందరో మహనీయులు పోరుబాట పట్టి ప్రాణాలను సైతం త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సిద్ధింపజేశారని ఆ మహనీయులను స్మరించుకోవడం భారతీయులుగా ప్రతి ఒక్కరి బాధ్యతని మండల తహసీల్దార్ కెవీ.గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో, బుర్రిపాలెం రోడ్డులోని వెస్టబెరీ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం ఆ నాడు పోరాడిన మహనీయులు జీవిత విశేషాలను తహసీల్దార్ గోపాలకృష్ణ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం టీవీ. సుబ్రహ్మణ్యం, రవి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతి పిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ నాయకులు, తెలుగుమహిళలు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పలువురు వైసీపీ నాయకులు కలిసి రణరంగచౌక్‌లోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పతాక వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ సంజనా సింహా



వెస్ట్‌బెర్రి స్కూల్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

### స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సత్కారం

స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సమరయోధుల కుటుంబ సభ్యులను శుక్రవారం తహసీల్దార్ కె.వీ గోపాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత చిలకపాటి బసవపున్నయ్య భార్య 95 ఏళ్ల రజిత కుమారిని పరామర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమెను తహసీల్దార్ దుశాలువాలతో తస్కరించు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

● పొన్నూరు టౌన్: పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పట్టణంలోని సివిల్ కోర్టు వద్ద మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మెజిస్ట్రేట్ ఏ పవన్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జియావుల్ హక్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన, వైసీపీ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. పొన్నూరు పట్టణంలోని శ్రీ వీరాంజనేయ యోగ సాధన కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను యోగా గురువు మలిశెట్టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించి మాజీ సైనికులను సత్కరించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో భరతమాత, మహాత్మా గాంధీజి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



సీనియర్ స్వర్ణకారులను సత్కరిస్తున్న స్వర్ణకార సంఘు సభ్యులు



నంబూరు సమీపంలో హై లెవెల్ కెనాల్‌కు గండి

## నంబూరు హై లెవెల్ కెనాల్‌కు భారీ గండి

పెదకాకాని, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు నంబూరు సమీపంలో హై లెవెల్ కెనాల్‌కు గండి పడింది. దీంతో నంబూరు - దుగ్గిరాల ప్రధాన రహదారి పక్కన ఉన్న వేల ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. వారం నుంచి పంట పొలాలను నీటిలో మునిగే ఉన్నాయి. రెండు పర్యాయాలు వరి నాట్లు, విత్తనాలను రైతులు వేశారు. రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారు.



చెరువులా మారిన పంట పొలాలు

## మహిళల ఆర్థిక ప్రగతి కోసమే స్త్రీ శక్తి

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలని ఆకాంక్షించే కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు పట్టణంలో శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో పట్టణంలోని ఆర్టీసీ డిపో, గుంటూరు బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజే ఈ పథకాన్ని ప్రారంభించడం హర్షనియమన్నారు. పొన్నూరు నుంచి ప్రతి రోజు 38 సర్వీసులు ద్వారా 15 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ద్వారా రాకపోకలు సాగిస్తున్నట్లు చెప్పారు. ఇందులో 6000 మంది మహిళలు ప్రయాణిస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు కొందరు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో అసత్య ప్రచారం చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 780 మంది వితంతువులకు కొత్తగా పింఛన్లు అందజేశామన్నారు. 2019 నాటికి నియోజకవర్గంలో 30 వేల పెన్షన్లు ఉంటే వైసీపీ నాయకులు 8000 పింఛన్లు తొలగించి 2024 నాటికి కేవలం 33 వేల పెన్షన్లను మాత్రమే నియోజకవర్గంలో ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, జనసేన సమన్వయకర్త వడ్రాణ మార్కండేయ బాబు, బీజేపీ నాయకులు జి.వెంకట్రావు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలిస్తున్న రైతు ప్రతినిధి బృంద సభ్యులు

## నల్ల డ్రెయిన్‌ను ఆధునికీకరించండి

● సీపీఎం రైతు ప్రతినిధి బృంద సభ్యులు

తెనాలి రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాజా వద్ద నుంచి సంగంజాగర్లమూడి వరకూ నల్ల డ్రెయిన్‌ను ఆధునికీకరించాలని సీపీఎం ఆంధ్రప్రదేశ్ రైతు ప్రతినిధి బృంద సభ్యులు కోరారు. శుక్రవారం బృంద సభ్యులు మండలంలోని ఖాజీపేట, హాఫ్‌పేట, కొలకలూరు గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నల్ల డ్రెయిన్ ఉధృతంగా నీరు ప్రవహిస్తుండటంతో తమ పంటలకు వరద ముప్పు వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని బృందసభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్.భావనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, శ్రీనివాస్, రైతులు రెడ్డి రవికిరణ్‌కుమార్, యలవర్తి కాంతారావు, వల్లూరి సుజారావు, ఎలవర్తి నాగేశ్వరరావు, పెదపూడి మాణిక్యాలరావు, మెరుగుపల్లినిరీక్షణరావు, ఎలవర్తి కాంతారావు, వల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఈవోగా కొల్లి విజయభాస్కర్

పొన్నూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా పొన్నూరు ఎంఈవో కొల్లి విజయభాస్కర్ ఎంపికయ్యారు. గుంటూరులో జరిగిన స్వతంత్ర వేడుకల్లో మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఎంఈవో విజయభాస్కర్ అవార్డును అందుకున్నారు. అలాగే ఉత్తమ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా తహశీల్దార్ కార్యాలయ ఆర్ఐ రామారావు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులను ఆయా కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి

● సంగం డెయిరీ మేనేజర్ రామకృష్ణ

కొల్లిపర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకోవాలని సంగం డెయిరీ మేనేజర్ ధూళిపాళ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివలూరు పాల కేంద్రంలో బోనస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి పాలకేంద్రం అధ్యక్షుడు నీలా మణిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా రెండు గేదెలను పెంచడం వలన ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. అనంతరం 83 మంది రైతులకు 2లక్షల 10వేల రూపాయలను బోనస్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట్రావు, కార్యదర్శి బొమ్ము కోటిరెడ్డి, డెయిరీ అధికారులు ఉప్పాల సంధీప్‌కృష్ణ, అమ్మిశెట్టి హరికృష్ణ, గరికపాటి వెంకట్రావు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





స్వాతంత్ర్యసమరయోధుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ



రైల్వే స్టేషన్ రోడ్డులో విద్యుత్ దీపాలతో అలంకరించిన రహదారి

## కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

తెనాలి అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) :పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణ మందిరాల వద్ద విద్యుత్ దీపాలతో రహదారిని అలంకరించారు. కృష్ణాష్టమి వేడుకలు, ఉట్టికొట్టే వేడుకలు భక్తులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు గావించారు. నాజరుపేట ఇస్కాన్ మందిరంలో మూడు రోజులపాటు పూజలు, కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పూరిజగన్నాథ తరహాలో స్వామివారి మూర్తులను దర్శించి తరించాలని ప్రతినిధులు కోరారు.

# వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు



అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకారం



శాకంబరీ మాతగా కనకదుర్గ భవాని, కుంకుమ అభిషేకంలో వాసవి కన్యకా పరమేశ్వరి



సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న భక్తులు, గాజుల అలంకారంలో కాకాని భ్రమరాంబ అమ్మవారు

పెదకాకాని, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు జరిగాయి. పెదకాకాని భ్రమరాంబ అమ్మవారు భక్తులకు గాజుల అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పెదకాకాని శివాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని పూర్తి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ పర్యవేక్షించారు.

### తెనాలిలో...

తెనాలి అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆలయాలలో శ్రావణ శుక్రవార పూజలు ఘనంగా జరిగాయి. కొత్తపేటలోని అష్టలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అలంకారం చేశారు. పూల అలంకారంలో జాతీయ జెండా రూపుతెచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టణంలోని రామలింగేశ్వరపేట, గంగానమ్మపేట, వైకుంఠపురం, మారీసుపేట, శ్రీవాసవీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజ లు, అలంకారాలు చేశారు. బాలాజీరావుపేట అయ్యప్ప ఆలయంలో అమ్మవారికి గాజులతో అలంకరించారు. దుర్భ హరిబాబు శాస్త్రి మహిళ భక్తులతో లక్ష గాజుల పూజ చేయించారు.

### పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో శ్రావణమాస శుక్రవారం సందర్భంగా అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొన్నూరు పట్టణంలోని కనకదుర్గ భవాని అమ్మవారి ఆలయాంలో శ్రావణమాస శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి వివిధ రకాల ఫలాలతో శాఖాంబరి మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కోటి నామ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి 150 కిలోల కుంకుమతో అభిషేకం నిర్వహించారు.

## విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలి

● విశ్రాంత మండల విద్యాశాఖాధికారి బసవకుటుంబరెడ్డి

కొల్లిపర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఆరిమండ బసవకుటుంబ రెడ్డి అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని అత్తోట హైస్కూల్‌లో పదోతరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామ పెద్దలు కొరారు అంజనేయులు, దాసరి నరసయ్య బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సౌజన్య, ఉపాధ్యాయులు నందివెలుగు ఫణి, భీమవరపు శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు, గ్రామ పెద్దలు భీమవరపు వేణుగోపాల్‌రెడ్డి, యర్రు వెంకయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.



అత్తోట హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రామ పెద్దలు



కొల్లిపర మండలం అత్తోటలో ముంపులోనే ఉన్న వరి పొలాలు

## పలు ప్రాంతాల్లో తగ్గని ముంపు

కొల్లిపర ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా మాగాణి భూముల్లో వెద పద్ధతి ద్వారా వేసిన వరి నాట్లు నీటిలో తేలియాడుతూనే ఉన్నాయి. పల్లపు ప్రాంతాల్లో వెద పద్ధతి ద్వారా వేసిన వరి పొలాలు సముద్రాన్ని తలపిస్తున్నాయి. ముంపునకు గురైన వరి పొలాలు బయట పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మండలంలో మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర, అత్తోట, చివలూరు, సిరిపురం, తూములూరు, చెముడుబాడు, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో వెదపద్ధతి ద్వారా వేసిన వరినాట్లు పూర్తిగా మునిగిపోవడంతో పాటు ముంపునుంచి బయట పడకపోవడంతో ఎక్కడ దెబ్బతింటాయోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.